# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 25-4-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:202 పేజీలు:6 వెల: రూ.1/-


**నమ్మలేని నిజాలు**

పగలు రేయి
కలువకమలాలు
పుష్ప విలాసం.

పిచ్చి కుక్కలు
ఉన్మాద పుల్లయ్యలు
దారి జాగ్రత్త.

నీకో ఉదయం
ప్రపంచ అభ్యుదయం
యోద్ధ హృదయం.

కొత్త కుండలు
ఎండలు భగభగ
ఒయాసిస్సులు.

శాంతి వాటిక
ఆధ్యాత్మిక వేదిక
యుద్ధం లేదిక

– రేడియమ్
సెల్: 9291527757

**నీనిజాలు**

ప్రజాస్వామ్య దేశంలో
కులమత భేదాలు
ఉంటె, పెరుగుతారు నిజం
ధనికుల దాదాలు !.

రోజు రోజు దాపురించె
కులాల కుంపట్లు !
వెలుగుపోయి ఆవరించె
మతాల చీకట్లు !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

# కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఏం చేశారు- సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 24:కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గానికి ఏం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని జోస్యం చెప్పారు.

సికింద్రాబాద్ పార్లమెంట్లో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే.. ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. 2004, 2009లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలిచిందని.. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ సారి మళ్లీ ఆ సెంటిమెంట్ రిపీట్ కాబోతుందని జోస్యం చెప్పారు.

సికింద్రాబాద్‌లో దానం నాగేందర్‌ను గెలిపిస్తే.. కేంద్రంలో మంత్రి పదవి ఇప్పించే బాధ్యత తనదని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. కేంద్రమంత్రిగా ఉన్న ఎంపీ కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. జంట నగరాలు వరదలతో మునిగితే కిషన్ రెడ్డి ఏమైనా చేశారా అని నిలదీశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ మంచోడే కానీ.. ఆయన పరువు తీయడానికి కేసీఆర్ ఆయన్ను పోటీలో నిలబెట్టారని అన్నారు. పద్మారావు గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి కేసీఆర్, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పద్మారావును ఓడించి కిషన్ రెడ్డిని గెలిపించేందుకు కేసీఆర్ ప్లాన్ చేశారని ఆరోపించారు. సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని ఎద్దేవా చేశారు.

మత సామరస్యాన్ని కాపాడింది కాంగ్రెస్ పార్టీనే. దానం నాగేందర్ కి ఢిల్లీలో పెద్ద పదవీ ఇప్పించే బాధ్యత నాదే అన్నారు. పద్మారావు మంచోడే.. కానీ ఆయన గురువు మంచోడు కాదు. పద్మారావును ఓడించి.. కిషన్ రెడ్డిని గెలిపించేందుకు కేసీఆర్ ప్లాన్ చేశారు. సికింద్రాబాద్ లో బీజేపీని ఓడించాలంటే దానం నాగేందర్ కి ఓటు వేయాలి. హైదరాబాద్ అభివృద్ధి చెందాలంటే దానం గెలవాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని తెలిపారు.

## బీఆర్ఎస్ 8ఎంపీ సీట్లు గెలిస్తే.. మంత్రి పదవికి రాజీనామా - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 24:బీఆర్ఎస్ 8 ఎంపీ సీట్లు గెలిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ 8 నుండి 12 ఎంపీ సీట్లు గెలిచే అవకాశం ఉందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ మంగళవారం ఓ టీవీ ఛానెల్ డిబేట్‌లో అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. బుధవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కేసీఆర్ చెప్పినట్లుగా వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ 8 ఎంపీ సీట్లు గెలిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సంచలన ప్రకటన చేశారు.

25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం ఈ సందర్భంగా కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌లోకి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వస్తామంటున్నారు.. మా పార్టీలోకి వస్తామంటున్న 25 మంది ఎమ్మెల్యేల పేర్లు నేను చెబుతా. మరీ కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి వెళ్లే పాతిక మంది ఎమ్మెల్యేల పేర్లు కేసీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. తాము అర్భకులం కాదని.. అర్జునులమై అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడమన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 12 ఎంపీ సీట్లు గెలుస్తోందని కోమటిరెడ్డి జోస్యం చెప్పారు.

## మోదీ బడే భాయ్.. రేవంత్ చోటే భాయ్- కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 24:మోదీ బడే భాయ్ రేవంత్ చోటే భాయ్ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ ఆయన మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా దొంగలవైనమ్మలో ప్రచారం నిర్వహించారు.

మోదీ, రేవంత్‌లు ఇద్దరు పెద్ద మోసగాళ్లని ఎన్నికల వాగ్దానాలను అమలు చేయటంలో ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఇక్కడ బిజెపి నుంచి పోటీ చేస్తున్న ఈటెలను, అలాగే కాంగ్రెస్ నుంచి పోటీచేస్తున్న సునీతారెడ్డిలు వలస పక్షులతో పోల్చారు. బీజేపీ, కాంగ్రెస్‌కు మళ్ళీ ఓటు వేసి మోసపోవద్దని హితవు పలికారు. వారికి డిపాజిట్ రాకుండా ఓడించా లని కోరారు. స్థానికంగా అందుబా టులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్?కి 10 నుంచి 12 సీట్లలో గెలిపించి, దేశంలో కీలక భూమిక కు పోషించేలా, రాజకీయా లను శాషించేలా అవకాశం కల్పించాల న్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చామకురా మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూన వివేకానంద, బండారు. లక్ష్మారెడ్డి, మాధవరం కృష్ణా రావు, దేవినేని సుధీర్ రెడ్డి, దయానం ద్ గుప్త, ఎమ్మెల్సీలు సురభి వాణి, శీంభీపూర్ రాజు స్థానిక నాయకులు డి.సి.ఎం .ఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, జహంగీర్, సోమశేఖర్ రెడ్డి, నందికంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడి తప్పు..

# రెండో సారి మోసపోతే మోసపోయిన వారిదే తప్పు..

### – బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

మల్కాజ్ గిరి ఏప్రిల్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గత ఎన్నికల్లో మల్కాజ్ గిరిలో రేవంత్ రెడ్డి స్వల్ప మెజార్టీ తో గెలిచారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డికి మల్కాజ్ గిరి ఎంతో ఇచ్చిందని, పిసిసి ప్రెసిడెంట్, సిఎం పదవులు రావటానికి మల్కాజ్ గిరి ప్రజలే కారణమన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి ఇక్కడి ప్రజలకు ఏమి చేయలేదని, పార్లమెంట్ లో పత్తా లేకుండా పోయారని, ప్రజలకు కష్టం వస్తే కనబడకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఈ వలస పక్షులకు ఓట్లు వేస్తే గెలిచిన తర్వాత మీకు కనబడరని మండిపడ్డారు. మల్కాజ్ గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా రోడ్ షో లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పాల్గొన్ని ప్రసంగిం చారు. మల్కాజ్ గిరి వాసులకు 24 గంటలు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని, పదేళ్ల అభివృద్ధి కేసీఆర్ పాలన చూశామని, రేవంత్ రెడ్డి పాలనలో వంద రోజులు అబద్ధం కనిపడిందని చురకలంటించారు. బడే భాయ్ మోడీ మనకు బడా మోసం చేశారని, చోట భాయ్ రేవంత్ రెడ్డి మనల్ని ఇక్కడ మోసం చేశారని ధ్వజమెత్తారు. గద్దెనెక్కంగా వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తా అన్నాడని, రుణమాఫీ అయ్యిందా? తులం బంగారం వచ్చిందా? మహిళలకు రూ. 2500 వచ్చాయా? అని కెటిఆర్ అడిగారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి మోసం పార్ట్ –1 అనే సినిమా చూపించారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు మోసం పార్ట్ –2 సినిమా చూపిస్తున్నారని, ఎక్కడ పోతే అక్కడ దేవుళ్ల మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తా అంటున్నారని, ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడి తప్పు. రెండో సారి మోసం పోతే మోసపోయిన వారిదే తప్పు అని తెలియజేశారు. ఇప్పుడు ప్రజలంతా కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని, హైదరాబాద్ లో ప్రజలంతా బిఆర్ఎస్ కు పట్టం కట్టారన్నారు.గత పదేళ్లలో హైదరాబాద్ కు, తెలంగాణకు బిజెపి ఏం చేసిందని ప్రశ్నించారు. ఉప్పల్, అంబర్ పేట్ లో పదేళ్లలో రెండు ఫ్లై ఓవర్లు కూడా కట్టలేకపోతున్నారని, తాము 36 ఫ్లై ఓవర్ లు కడితే రెండు కూడా కట్టలేని చేతకాని బిజెపికి ఓట్లు అడిగేందుకు సిగ్గు ఉందా? అని కెటిఆర్ అడిగారు. ఏం చేశారని అడిగితే చాలు జై శ్రీరామ్ అని అంటారని, శ్రీరామునితో మనకు ఎలాంటి పంచాయితీ లేదని, శ్రీరాముడు కూడా లంగలు, దొంగలను గెలిపించమని ఎప్పుడు చెప్పడని, మనం కట్టలేదా యాదగిరి గుడి. కానీ ఓట్ల కోసం మతాన్ని వాడుకోవడన్నారు. మోడీ అక్షింతలు పంపిస్తే?కేసీఆర్ దేశం మొత్తానికి తినటానికి బియ్యం పంపించారని, మోడీ వచ్చిన నాడు రూ. 400 సిలిండర్. ఇప్పుడు రూ. 1100 అయ్యిందని,మోడీ వచ్చిన నాడు ముడి చమురు వంద డాలర్లకు బ్యారెల్ ఉందని, ఇప్పుడు ముడి చమురు బ్యారెల్ కు 84 డాలర్లు ఎందుకు తగ్గలేదని, రూ. 70 పెట్రోల్ రూ. 110 అయ్యిందని మండిపడ్డారు.

పప్పు, ఉప్పు, చింతపండు, బస్సు, రైలు అన్ని ధరలు పెంచారని, అందుకే మోడీని ప్రజలందరూ ప్రియమైన ప్రధాని కాదు పిరమైన ప్రధాని అని అంటున్నారని కెటిఆర్ చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికలలో ఈటల రాజేందర్, బండి సంజయ్, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరని, బిజెపి లీడర్లు అందరిని బిఆర్ఎన్ మాత్రమే ఓడించిందన్నారు. బిజెపిని ఓడించే దమ్ము లేని కాంగ్రెస్ కు ఓటు వేసి వృథా చేయొద్దని, కొందరు బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటి అని ప్రచారం చేస్తున్నారని, నిజంగా బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటైతే కెసిఆర్ కూతురు జైల్లో ఉండేదా? అని కెటిఆర్ ప్రశ్నించారు. తప్పుడు ప్రచారాలను మైనార్టీలు నమ్మవద్దని, బిజెపిని ఓడించే దమ్ము లేకనే రాహుల్ గాంధీ కేరళ నుంచి పోటీ చేస్తున్నారని, మరోసారి కాంగ్రెస్ కు ఓటు వేస్తే మొత్తం పథకాలను రేవంత్ రెడ్డి బంద్ చేస్తారని, ఏమీ చేయకపోయినా సరే ఓట్లు వేశారంటూ అన్ని పథకాలను ఆపేస్తారని, కాంగ్రెస్ చెప్పిన అన్ని పథకాలు అమలు కావాలంటే బిఆర్ఎన్ ను గెలిపించాలని కోరారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మళ్లీ కెసిఆర్ చుట్టు రాజకీయాలు తిరిగే పరిస్థితి తీసుకొద్దామని కెటిఆర్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 24:తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి విడుదల చేశారు. ఒకేసారి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాయలంలో విద్యాశాఖ చీఫ్ సెక్రటరీ శ్వేత ఓజా ఈ ఫలితాలను విడుదల చేశారు. ఫస్ట్ ఇయర్ లో 60శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ లో 64శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 60.01 శాతం మంది పాస్ అయ్యారని తెలిపారు. సెకండ్ ఇయర్ లో 64.16 శాతం మంది పాస్ అయ్యారని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా ఫస్ట్ ప్లేస్ లో నిలిచాయని తెలిపారు. సెకండ్ ఇయర్ పాస్ పర్సెంటేజ్ లో ములుగు జిల్లా టాప్ ప్లేస్ లో నిలిచింది.

ఫస్ట్ ఇయర్ ఎంపీసీ మొత్తం పరీక్ష రాసిన వారి సంఖ్య 2 లక్షల 19 వేల 782 . పాస్ అయినవారి సంఖ్య1లక్షా 50 వేల 597. 68 శాతం మంది పాస్ అయ్యారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ మొత్తం పరీక్ష రాసిన వారి సంఖ్య 2 లక్షల 17 వేల 839 పాస్ అయినవారి సంఖ్య 1లక్షా 60 వేలు. 73.8 శాతం మంది పాస్ అయ్యారు. ఫస్ట్ ఇయర్ బైపీసీ మొత్తం పరీక్ష రాసిన వారి సంఖ్య 93 వేల 363? పాస్ అయినవారి సంఖ్య 62 వేల 875. 67.34 శాతం మంది పాస్ అయ్యారు. సెకండ్ ఇయర్ బైపీసీ మొత్తం పరీక్ష రాసిన వారి సంఖ్య 1 లక్షా14 వేల 180?..పాస్ అయినవారి సంఖ్య 70 వేల 338? 37.52 శాతం మంది పాస్ అయ్యారు.

## ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేయక పోతే

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: హరీష్ రావు ప్రతి సవాల్

సంగారెడ్డి ఏప్రిల్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ ను తాను స్వీకరిస్తున్నానని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు రీకౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది తొండి రాజకీయం అని, ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాలు విసిరారు. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని, తనకు పదవులు ముఖ్యం కాదన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా? అంటూ ఛాలెంజ్ చేశారు. ఈ విషయంపై ఎల్లుండి తాను అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్తూపం వద్దకు చర్చకు వస్తానని, దమ్ముంటే సిఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు సవాలు విసిరారు.

కాంగ్రెస్ పార్టీ అమలు చేయాల్సిన 8 ప్రధాన హామీలు ఉన్నాయని, వాటిని అమలు చేస్తే తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, 8 హామీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా? అని అడిగారు. 2014 ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సమయం ఇస్తామన్నారు. 1. రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 నాడే చేస్తామన్నారు. ఇంకా చేయలేదు. కనీసం దానికి సంబంధించిన విధి విధానాలు కూడా తయారు చేయలేదు. ఇప్పుడు మళ్లీ కొత్త డేట్ పెడుతున్నారు. డిసెంబర్ 9 నాడు రుణమాఫీ చేయనందుకు ముందు రేవంత్ రెడ్డి గారు రైతులకు క్షమాపణ చెప్పాలి. జరిగిన జాప్యానికి బాధ్యత వహించాలి. తాజాగా ఇచ్చిన హామీ ప్రకారమైనా ఆగస్టు 15లోపు వందకు వంద శాతం రుణమాఫీ చేయాలి.

2. మహాలక్ష్మి పథకం కింద ప్రతీ మహిళకు నెలకు 2,500 ఇస్తామన్నారు. ఇప్పటికి నాలుగు నెలలు గడిచి పోయాయి. ఒక్కో మహిళలకు మీరు ఇప్పటికే 10,000 బాకీ ఉన్నారు. ఎప్పుడు ఈ బాకీ తీరుస్తారు. నెల నెలా ఎప్పటి నుంచి ఖాతాలో వేస్తారు?3. కల్యాణలక్ష్మి పథకం కింద ఇచ్చే లక్ష రూపాయలతో పాటు తులం బంగారంఇస్తామన్నారు. గడిచిన నాలుగు నెలల్లో వేల సంఖ్యలో పెళ్లిల్లు జరిగాయి. వారికి బంగారం ఎప్పుడు ఇస్తారు?

4. రైతుభరోసా కింద ఎకరానికి 15,000 చొప్పున ఇస్తామన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత రబీ సీజన్ లో రైతుబంధుకు పెంచిన సాయం అందిస్తామని చెప్పారు. కానీ మేమిచ్చిన రైతుబంధు పథకం డబ్బులే ఇంకా అందరీ అందలేదు. గడిచిన రబీసీజన్ కు ఎకరానికి 5 వేలు బకాయి పడ్డారు. మళ్లీ ఖరీఫ్ సీజన్ లో జూన్ నుంచి మీరు ఎకరానికి 15,000 ఇవ్వాల్సి ఉంది. ఎప్పుడు ఇస్తారు? ఎంత ఇస్తారు? అసలు ఇస్తారా? ఇవ్వరా?

5. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతీ పంటకు క్వింటాకు 500 చొప్పున బోనస్ ఇస్తామన్నారు. రబీ సీజన్ నుంచే ఇస్తామని చెప్పారు. కానీ రబీ సీజన్ లో ఒక్క క్వింటాకు కూడా బోనస్ ఇవ్వలేదు. దానికి ఎవరు బాధ్యత వహిస్తారు?

6. వ్యవసాయ కూలీలకు 12 వేల చొప్పు ఆర్థిక సాయం చేస్తామన్నారు. వంద రోజుల్లో చేస్తామని చెపితే, నాలుగు నెలలు దాటి ఐదో నెల గడుస్తోంది. వ్యవసాయ కూలీలకు డబ్బులు ఎప్పుడు ఇస్తారు?

7. చేయూత పథకం కింద పెన్షన్ ను 2 వేల నుంచి నాలుగు వేలకు పెంచుతామన్నారు. కానీ నేటికీ పెంచిన పెన్షన్ రావడం లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు వేల చొప్పున ఇచ్చే పెన్షన్ కూడా మీరు జనవరి నెలకు ఇవ్వలేదు. నెలకు రెండు వేల చొప్పున ఐదు నెలలకు గాను, మీరు ఒక్కొక్కరికీ పదివేల రూపాయలు బాకీ పడ్డారు. జనవరి నెలకు సంబంధించి మొత్తం ఎగ్గొట్టారు. ఆ నెలది కూడా బకాయి పడ్డారు. బకాయిలు ఎప్పుడు ఇస్తారు? పెంచిన పెన్షన్ ఎప్పుడిస్తారు?

8. నిరుద్యోగ భృతి కింద నెలకు 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. నేటి వరకు ఎవరికీ ఇవ్వలేదు. ఐదు నెలలకు గాను, ఒక్కో నిరుద్యోగికి మీరు 20,000 బాకీ పడ్డారు. అవి ఎప్పుడు ఇస్తారు.

ఈ బకాయిలు తీర్చి, ఈ పథకాలు సక్రమంగా ప్రతీ నెలా అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, బాధ్యతలను గుర్తు చేస్తే ప్రతిపక్షాల మీద రేవంత్ దాడి చేయడం సరికాదన్నారు.

రేవంత్ రెడ్డి తొండి రాజకీయానికి ఇదే నిదర్శనమని, ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతే, మీ చేతగాని తనాన్ని ఒప్పుకుని పదవి నుంచి తప్పుకోవాలని, చేతనైతే అమలు చేయాలని ఘాటుగా హరీష్ రావు విమర్శించారు.

# దేవుడితో రాజకీయాలు చేసేది మీరే- ఎంపీ బండి సంజయ్

కరీంనగర్, ఏప్రిల్ 17:దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు తనను కించపర్చేలా మాట్లాడుతున్నారని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. బుధవారం కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు పార్టీల నాయకులు భాజపా లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నాడని గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేడు, యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు, వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు,

వాళ్లు మాట్లాడితే కరెక్టట నేను మాట్లాడితే తప్పం టున్నారన్నారు. ఇదేం న్యాయం నేను వాళ్లలా దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదన్నారు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడు తుమన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోదని, అలాంటి నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుందన్నారు. ఇక్కడున్నా యన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామి నేషన్ వేయించాడని,

ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు.ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తున్నారని, రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ అయినప్పటికీ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేక పోతుండడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి ఓటేసి ప్రజలు మోసపోయా రన్నారు. నరేంద్రమోదీ హామీలివ్వ కుండా అధికారంలోకి వచ్చినా ప్రజలకు అవసరమైనవన్నీ చేస్తున్నాడ న్నారు. మోదీ చేసిందే చెబుతారని, చెప్పిందే చేస్తారన్నారు. ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెర లేపారన్నారు. డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి ఎన్నికల్లోపే ఎందుకు చేయలేదన్నారు. పోనీ ఎన్నికల కోడ్ అయిపోగానే జూన్ 4న రుణమాఫీ చేయొచ్చు కదా ఆగస్టు 15 వరకు ఎందుకు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హామీలివ్వకపోతే అవి నెరవేర్చేదాకా కొట్లాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. బోనస్ ఇచ్చేదాకా వెంటాడతామని, తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయన్నారు. కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చానని అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నాడన్నారు.

## ఖమ్మం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు నామినేషన్

ఖమ్మం ఏప్రిల్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఖమ్మం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి గౌతమ్ కు నామినేషన్ పత్రాలు అందించారు. మూడు సెట్ల నామినేషన్ పత్రాలను నామా నాగేశ్వరరావు దాఖలు చేశారు. నామా వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మదన్ లాల్, కొండబాల కోటేశ్వరరావు, తదితరలు ఉన్నారు.

## ఏ శక్తీ కుల గణనను అడ్డుకోలేదు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: దేశంలో కుల గణనను ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో జరిగిన సోషల్ జస్టిస్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల గణనపై తాను రాజకీయం చేయడం లేదన్నారు. తన జీవితంలో అది టార్గెట్ అని తెలిపారు. దాన్ని తానే మీ వదలబోమన్నారు. కుల గణనను అడ్డుకునే శక్తి ఏదీలేదన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే, తొలుత తాము కుల గణన చేపట్టనున్నట్లు రాహుల్ వెల్లడించారు. ఇది తన గ్యారెంటీ అని తెలిపారు. కుల గణన అంటే కేవలం కులాల సర్వే కాదు అని, దానికి ఆర్థిక, వ్యవస్థీకృత సర్వేను కూడా కలపనున్నట్లు ఆయన చెప్పారు.

## అ చామనచాయ పిల్ల కథ

–మహాకవి డా॥కత్తి పద్మారావు
9849741695

ఒక దృశ్యం ప్రపంచాన్ని వెలిగిస్తుంది
త్యాగం ఏదైనా సజీవమైనదే
భవిష్యత్తుకు అది ప్రవచనం
జీవితం ఒక మధుర కావ్యం
రసాత్మకం
ఆలంకారికం
దృష్టిలోనే అన్నీ ఉన్నాయి
స్వీయ శ్రమజీవనం నిత్య ప్రభాసం
అతడు ప్రేమించాడు
ఆ యువతీ ప్రేమించింది
అది యుగధర్మం
వారెందుకు కోపోద్రిక్తులయ్యారు?
మానవత్వం మరిచారా?!
సంకెళ్లు తెగుతున్నాయని భయమా?
గోడలు కూలుతున్నాయనే భీతా?
ఇవన్నీ మీరు నిర్మించుకున్నాయేగా!?
ఆ కోట్లకు పడగలెత్తిన వాడి కూతురు దగ్గర
మీరు పాదాక్రాంతులయ్యారు.
ఆ చరణాలకు మాత్రం కులభేదం లేదా?!
క్షత్రియుడిగా పిలవబడుతున్న
అర్జునునికి,
యాదవ కన్య సుభద్రకు
కృష్ణుడేగా వివాహం నిర్వహించాడు.
మన పురాణ గాథల్లోని వర్ణాంతరం
మనకు శ్రవణ పేయం!
మీ కుమార్తె మాత్రం కులాంతరిత అయితే
నీవు గొడ్డలి నూరుతున్నావు!
ఇదేమి మానవ ధర్మం?
గాంధార రాజు కూతురు గాంధారి.
క్షత్రియుడిగా చెప్పబడుతున్న
ధృతరాష్ట్రుడు గాంధారిని వివాహం చేసుకోలేదా!
గాంధారు లెవరు?
మూలవాసులు కాదా?!
గాంధారి ఎవరు?
దళిత పుత్రిక కాదా?!
క్షత్రియులకు శతసంతానం కలిగినప్పుడు
వీరు వర్ణాంతరులేగా!.
కర్ణుడు సూర్యుడు కొడుకు అన్నారు
కుంతి తన బిడ్డను ఎందుకు నదిలో విడిచిపెట్టింది?
మనం అల్లుకున్న కథలన్నింటా
వర్ణాంతరమేగా ఉంది
మరీ మీ కుమార్తె గొంతు మీద
కత్తి ఎందుకు పెడుతున్నావు?
మరొక చోట కొడుకు కులం ద

సమూహ
సెక్యులర్ రైటర్స్ ఫోరం
తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సు
-వరంగల్
అంశం:
లౌకిక విలువలు – సాహిత్యం
28 ఏప్రిల్ 2024
(ఆదివారం)
వేదిక:
సెనేట్ హాల్, కాకతీయ విశ్వవిద్యాలయం
10AM – 6PM

నేటినిజం
# సాహితీ కెరటాలు
website:www.netinijam.com
website: www.netinijam.com



### ఘంటారవం

జీవనగమనంలో
ఎత్తుపల్లాలు సహజం
రంగుల హరివిల్లులో
వ్యతిరేకవర్ణాలే అందం.

తనను తాను తెలుసుకొనే
తపన తక్కువ
అన్యులపై అసూయపడే
ఆసక్తి ఎక్కువ.

లోపాలను
తొలగించు
దీపాలను
వెలిగించు

కలానికి
విశ్రాంతి ఎప్పుడు
అశాంతి
అంత్యమైనప్పుడు

పచ్చదనం
ఉంటేనే ఆకు
లేకుంటే
పండుటాకు

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

## వందిమందికిపైగా పాల్గొన్న 'కవి గాయక సమూహ గానం'

హైదరాబాద్, ఏప్రిల్ 24: (నేటినిజం ప్రతినిధి): దేశంలో అసహనం, ఫాసిస్టు ధోరణులతో సాటి మనుషులను అకారణంగా ద్వేషించే తత్వం పెరిగిందని, ఇది సమాజానికి ఏమాత్రం మంచిది కాదని ప్రముఖ కవి కె. శివారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ద్వేష, విద్వేష భావనలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఇలాంటి వాతావరణంలో రాజ్యాంగస్ఫూర్తితో లౌకిక విలువల పరిరక్షణ కోసం కవులు, రచయితలు సమూహగానం చేయడం చాలా మంచి విషయం అంటూ కొనియాడారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రజాస్వామిక, లౌకిక రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం 'కలం గళం ఎత్తుదాం' నినాదంతో వంద మందికిపైగా కవులు, రచయితలతో 'కవి గాయక సమూహగానం' కార్యక్రమం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి కె.శివారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్థానంలో మనుస్మృతిని ప్రతిష్ఠించే దుష్ట ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే గళాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ రచనల ద్వారా, కళల ద్వారా ఫాసిజానికి, మత విద్వేషానికి వ్యతిరేకంగా సమాజాన్ని జాగృతం చేయడం కవులు, రచయితలు, కళాకారుల బాధ్యత అని, ఆ దిశగా సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్ ప్రారంభోపన్యాసం చేశారు. కేన్సర్ లాగే ఫాసిజం కూడా దశలవారీగా సమాజానికి వ్యాపిస్తుందని అన్నారు. ఫాసిజంలో ప్రజల సమ్మతం ఉంటుందని, ప్రస్తుతం మతం పేరుతో జరిగే మూకదాడులు, అత్యాచారాలు లాంటి అవాంఛనీయ ఘటనలకు ప్రజలు మద్దతు పలకడం లేదా మౌనంగా ఉండడం అందులో భాగమే అని విచారం వ్యక్తం చేశారు. దీన్ని ఫాసిజంలోని రెండవ దశగా కె. శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ద్వేష వాతావరణాన్ని ఎదిరించడం, హేతుబద్ధంగా ఆలోచించడం, అబద్ధాలను నమ్మకుండా ఉండడం, సున్నితత్వాన్ని పెంచడం కోసం సాహిత్యం, కళల్లో మన భావాలను ఏ విధంగా వ్యక్తీకరించాలో కూడా మాట్లాడుకోవాలని కవులకు, కళాకారులకు దిశానిర్దేశం చేశారు.

కార్యక్రమానికి పసునూరి రవీందర్ సభాధ్యక్షత వహించగా స్నైబాబా సమన్వయకర్తగా వ్యవహరించారు. కవి గాయక సమూహ గానం తొమ్మిది సెషన్లతో రోజంతా సాగింది. భూపతి వెంకటేశ్వర్లు, యాకూబ్, సంగిశెట్టి శ్రీనివాస్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డా॥నాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, రాపోలు సుదర్శన్, దాసోజు లలిత, మెర్సీ మార్గరెట్, పేర్ల రాము, నరేష్ కుమార్ సూఫీ, ప్రసాదమూర్తి, నస్రీన్‌ఖాన్, తగుళ్ల గోపాల్, జ్వలిత, మాస్టార్జీ, యశ్‌పాల్ తో ఉదారి నారాయణ, సంధ్య విప్లవ్, దేంచనాల శ్రీనివాస్, పొట్లపల్లి శ్రీనివాసరావు, నాంపల్లి సుజాత, ఏభూషి నరసింహ, వి. శంకర్, వర్ఘుల శివకుమార్, కాసుల లింగారెడ్డి, తైదల అంజయ్య, బెల్లంకొండ సంపత్‌కుమార్, ఇస్తారి పాటు వందమందికి పైగా కవులు, రచయితలు, గాయకులు ప్రజాస్వామిక లౌకిక రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కవితలు చదివారు. పాటలు ఆలపించారు.

సభలో ప్రసంగిస్తున్న కె. శ్రీనివాస్. వేదికపై స్నైబాబా, కె.శివారెడ్డి, పసునూరి రవీందర్. ○ ప్రసంగిస్తున్న కె. శివారెడ్డి, భూపతి వెంకటేశ్వర్లు

### పుస్తక సమీక్ష

## సుగంధ భరితం - కవితా 'చందనం'!

ఇందూరు ముద్దుబిడ్డ.. తెలుగు వారందరూ గర్వించదగిన సంస్కారవంతుడు... సాహితీలోకాన్ని అబ్బురపరిచే సృజనకారుడు.. ఆయన మాట, మనసు మధురం.. వ్యాఖ్యానంలో ఆయనకు ఆయనే సాటి.. యువప్రాయం నుండే కవిత్వాన్ని రాస్తున్న కవి.. ప్రచార ఆర్భాటాలసలే లేని సహృదయ సంపన్నుడు.. ఎంత ఎదిగినా ఒదిగి వుండే గొప్ప వ్యక్తిత్వం.. పదాలకు స్వరాభరణాలను తొడిగి స్వరకాంతులను వెదజల్లే చంద్రుడు.. రాయడం కన్నా పఠనంపైనే మక్కువ చూపే అక్షర ప్రేమికుడు.. "చందనుడు నా హృదయనందనుడు" అని సినారె నుండి ప్రశంసలందుకున్న వినయశీలి.. ఇందూరు సినారెగా భాసిల్లుతున్న సాహితీకారుడు.. ఎదుటి వారి మంచిని, ప్రతిభను గ్రహించి అభినందన చందనాలు అందించే సుగుణవంతుడు.. సభా సామ్రాట్‌గా అందరి హృదయాలలో కొలువుదీరిన ప్రఖ్యాత వ్యాఖ్యాత.. నిత్య కవితా సాధకుడు.. నిరంతర సాహితీ కృషీవలుడు.. మాటల మాంత్రికుడు.. దశాబ్దాలుగా కవిత్వం రాస్తున్నప్పటికీ.. అచ్చులో ఎన్నో కవితలు వచ్చినప్పటికీ.. పుస్తకరూపంలో అందించాలన్న ఆకాంక్షను ఐదు దశాబ్దాల తర్వాత నెరవేర్చుకున్న అక్షర యోధుడు..

ఇలా ఎన్నో సుగుణాలను పుణికిపుచ్చుకున్న సీనియర్ సాహితీవేత్త.. జనరంజక వ్యాఖ్యాత.. ఇందూరు భారతి ఖ్యాతిని నలుదిశలా చాటిచెప్పిన కావ్యకర్త, కార్యకర్త అయిన వి.పి.చందన్‌రావు గారు తాను దశాబ్దాలుగా రాస్తున్న కవితల్ని ఏర్చికూర్చి "చందనాగ్ని" పేరుతో తమ తొలి కవితా సంపుటిని వెలువరించడం అందరినీ ఆనందపరిచే అంశం! ఆలస్యంగానైనా.. పూర్తిస్థాయిలో అందంగా, ఆకర్షణీయంగా, ఆలోచనాత్మకంగా, ప్రేరణదాయకంగా ఈ గ్రంథాన్ని మనకు అందిస్తున్న వి.పి.చందన్‌రావు గారు అభినందనీయులు. అందరిలాగే చందన్‌రావు గారిని ఇష్టపడే వారిలో నేనూ ప్రథమ వరుసలో ఉంటాను.. ఆయన, నేనూ కలిసి సినారె గారితో పాల్గొన్న సభలు ఎప్పటికీ గుర్తుంచుకునేలా.. ఆయన వాగ్ధాటి నన్ను సదా మురిపిస్తూనే ఉంటుందనడం లో అతిశయోక్తి అసలే లేదు.. నేను అమితంగా అభిమానించే వారిలో అగ్రభాగాన నిలిచే చందన్‌రావు గారు.. తమ రచనల్లో సరళత్వానికి పెద్దపీట వేసినప్పటికీ.. అలతి అలతి పదాలతో అద్భుత భావాలను పండించడంలో ఆయన దిట్ట.. పైకి మామూలుగా కనిపించే ఆయన పదాల పరదా మాటున చక్కని సందేశాలను మాత్రమే కాక చిక్కని ఆలోచనా ధారను చూస్తాం..

ఎంతోమంది సీనియర్ సాహితీ దిగ్గజాలతో పరిచయాలను కలిగి వారితో కలిసి సభలు పంచుకున్న ఆయన రాసే కవిత్వంలో నవరసాలను చూస్తాం.. హాస్యం.. చమత్కారం.. వ్యంగ్యం.. చమక్కులు.. ఆయన ఎంపిక చేసుకున్న కవితా వస్తువులకు శోభను కూర్చే ఆభరణాలు.. అభివ్యక్తిలో నవ్యత.. శిల్పం విషయంలో చతురత ప్రదర్శించడంలో నేర్పరితనం.. కవిత్వ ఎత్తుగడలో, కొనసాగింపులో.. ముగింపులో.. ఆయన శైలి ప్రశంసనీయంగా ఉండటం విశేషం.. తాను అమితంగా ఆదరించే సినారె దివ్యస్మృతికి ఈ కవితా సంపుటిని అంకితమివ్వడం అన్నివిధాలా సమర్థనీయంగా ఉంది. చందన్‌రావు గారిని ఏడుపదుల వయస్సు వరించిన సందర్భంగా జీవన సప్తతిగా అందిస్తున్న ఈ కవితాసంపుటిలో 171 కవితలు కొలువు దీరాయి. వీటిలో మినీ కవితలూ ఉన్నాయి. ఇందలి కవిత్వంలో కవి చందన్‌రావు గారి లోకపరిశీలనం... సామాజిక చింతనం.. ఉత్తమ వ్యక్తిత్వం ముప్పేట అల్లుకు పోయాయి. హృదయాలను మీటే విధంగా, పదబంధాలను వస్తువు వెలుగులో ప్రయోగించిన తీరు బాగుంది.. ఆయన పొందుపరిచిన ఈ కవిత్వంలో సుగంధ పరిమళాలను వెదజల్లే భావ కుసుమాలు.. మనసును అలరింపజేసే విధంగా.. కవితాపంక్తులు అడుగడుగునా దర్శనమిస్తాయి. పదబంధాలు పైకి చల్లదనాన్ని పంచినట్లే కనిపించినా.. పదాల వెనుక పదునైన, భావ పరంపరతో కవియొక్క భావావేశాన్ని – ప్రకటించే అక్షరధారను చూస్తాం.. అంతేగాక ఇందులోని 'మినీ' కవితల్లో 'మెనీ' భావాలను వీక్షిస్తాం.. ఆస్వాదిస్తాం.. ఆలోచిస్తాం.. ఆచరణ వైపు అడుగులు వేస్తాం.

సంపూర్ణ మూర్తిమత్వాన్ని సంతరించుకున్న చందన్‌రావుగారు తమ కవిత్వంలో మానవీయ కోణానికి పెద్దపీట వేసి సమతాభావనను ప్రకటించడం విశేషం.. నేటినిజం సంపాదకులు బైస దేవదాసు గారన్నట్లు.. ఎన్నేళ్లయినా కవిత్వాన్ని వదలనివాడుగా ఖ్యాతికెక్కిన ఆయన ఈ గ్రంథంలో పొందుపరిచిన కవితలు చాలావరకు ప్రముఖ సాహితీ పత్రికల్లో ఇదివరకే ప్రచురింపబడటం గమనార్హం!

ఎవడి పొట్టతిప్పలు వాడివే.. మేం పిట్టలం.. మా వారసత్వం.. రెక్కాడించి డొక్క నింపుకోవడమే అంటూ "పిట్టపిల్ల" శీర్షికతో రాసిన మొదటి కవితలోనే చక్కని సందేశాన్ని అందించిన చందన్‌రావు గారు నా బతుకు నాది.. నా యాతన నాది.. ఎప్పటికప్పుడు ఏమూటకామూట.. దొరికిందేదో.. ముక్కున కరుచుకోవడమే తప్ప.. రేపటికో మరునాటికో నేనూడా దాచుకోను అంటూ పిట్టపిల్ల అంతరంగాన్ని ఆవిష్కరించారు.

కనిపించని చీకట్ల.. కనికట్ల దండెమ్మీద.. కాంతి అస్త్రాన్ని వేయనివ్వండి.. శాంతి వస్త్రాన్ని ఆరేయనివ్వండి.. ఎవరి వీధుల్ని వారికి అప్పగించండి.. దీపంతో దీపాన్ని వెలిగించడం.. పక్కవాడి గాయాన్ని తుడిచి కట్టుకట్టడం నేర్పించండంటూ "చీకటి దండెం మీద వెలుతురు వస్త్రం" కవితను తీర్చిదిద్దారు. సమరంకు బదులు సహనాన్ని బోధించండంటూ హితవు పలికారు.

బాధని కథలోకి.. గాయాన్ని గజల్లోకి.. దుఃఖాన్ని ఒక సుఖస్వప్నంలోకి.. తర్జుమా చేస్తున్నవాడ్ని! అంటూ కొనసాగించి.. ఈ కవితను విభిన్నకోణంలో విశ్లేషించు కోవడానికి అవకాశం కల్పించారు. ఓ ప్రసిద్ధ కవి నర్మగర్భంగా తమ మనోగతాన్ని అక్షరాల్లో నిక్షిప్తం చేసినట్లు.. అభ్యుదయ భావాలకు పట్టంకట్టే విధంగా విధించిన నిషేధాజ్ఞల.. అగ్నుల్లోంచి వీధులకు విముక్తి ప్రసాదించండంటూ విన్నవించడం.. వంటి అంశాలు చందన్‌రావు గాని కవితా పటిమను చాటేలా ఉన్నాయి. కవిత్వానికి కాదేదీ అనర్హం అని శ్రీశ్రీ పేర్కొన్నట్లు చందన్‌రావుగారు 'దండెం'పై ఓ కవితను రాసి పాఠకుల మెప్పించారు. తాడు.. ఒక కొసను అటు.. ఒక కొసను ఇటు.. లాగి లాగి రెండువైపులా ముడులేసి.. గట్టిగా బిగించి కట్టిన దండెం ఒక వాక్యంలా కనబడుతోం దంటూ ఏకవాక్య దండెం కవితను రాశారు. పైకి ఈ కవిత సరళంగా కనిపించినా.. చిన్ని చిన్ని పదాలతో దండాన్ని, దండెం యొక్క గొప్పదనాన్ని వివరించారు. ముడులు సడలే వరకు.. లేదా.. మోయలేని భారం మీద పడి, మోయలేక తెగేవరకు తన విధి నిర్వహణకే అంకితమైన తాడు అని చెప్పడం బాగుంది. ఇంకా ఓ అడుగు ముందుకేసి.. ఆడా మగా లింగ భేదం లేని.. చిన్నా పెద్దా తారతమ్యం లేని.. ఆ రంగు.. ఈ రంగు వర్ణభేదం లేని ఏమీ ఎరుగని ఓ దండెమా! నీకో దండం అంటూ ముగించి కవి తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ వస్తువును కవితామయం చేశారు.




ప్రతులకు : వి.పి.చందన్‌రావు
ఇ.నెం. 10-14-1562/వి,
సీతా రాంనగర్ కాలనీ, వర్ని రోడ్,
నిజామాబాద్– 503 001
సెల్:9440038565

'స్మ–రణం' కవితలో కవియొక్క తాత్వికతను చూస్తాం. ఒక మరణం.. ఎన్నెన్ని మనసాలో! అంటూ ఆలోచనాత్మకంగా ఈ కవితను ప్రారంభించారు. ఒక స్మరణం.. ఎన్నెన్ని వర్ణాలో, పోగులు బెట్టి.. ఒక్కో ముక్కని.. మళ్లీ అతికించుకునే ప్రయత్నాలెన్నో అంటూ కొనసాగించారు. మరణమంటే.. మట్టిగోడకు చిత్రపటమై మౌనంగా వేళ్ళాడమేనా! అంటూ వ్యాఖ్యానించారు. "మరణీయం" కవితలోనూ కవి చందన్‌రావు గారు తమ తాత్వికతను చాటారు. ఓటమి కొత్తకాదనీ.. ఎన్నోసార్లు ఓడిపోయాననీ.. దుఃఖం కొత్తకాదు.. ఎంతేడ్చానో..! మరణం కొత్తకాదు.. ఎన్ని సార్లు మరణించానో! అంటూ కొనసాగించడం బాగుంది.

'పూలువాలిన చెట్టు' కవిత చిన్నదైనా.. పెద్ద సందేశాన్ని మోసుకొచ్చింది. నడుస్తున్న చరిత్రకు అద్దంపడుతూ నర్మగర్భంగా కవి ప్రకటించిన ఆలోచనలు అభినందనీయంగా ఉన్నాయి.

పిట్టలకు చెట్టుకీ
అవి పుట్టకముందే ఏదో అనుబంధం
పూలు నేలరాలినా పిట్టలెగసిపోయినా
చెట్టు చిన్నబోదు.. చెట్టు అంతే ఉంటుందన్న

వాస్తవాన్ని ఆవిష్కరించారు. నాపై రోజూ వాలే పిట్టలు.. రెక్కలు దులుపు కున్నాయి.. ఆకాశాన్ని అందుకోవాలని..ఆకాశమా! నా పిట్టల్ని కాస్త కనిపెట్టు.. అంటూ ముగించారు. ఈ కవితను నిశితంగా పరిశీలిస్తే..

సహజంగానే యింకా పైకెదగాలన్న ఆకాంక్షతో.. ఇంతకాలం మార్గదర్శనం పొందిన మహనీయులను మరిచిపోవడం.. వేలుపట్టి నడిపించిన నాన్నను రెక్కలొచ్చిన పక్షులోలే ఎగిరిపోవడం వంటి సంఘటనలు చూస్తాం. చెట్టు చెట్టంతే ఉన్న నిజాన్ని తెలియజెబుతూ.. రోజూ వాలే పిట్ట రెక్కలు దులుపుకుని ఆకాశాన్ని అందుకోవాలన్న ఆకాంక్షతో ఎగిరిపోయాయన్న విషయాన్ని ఆలోచనాత్మకంగా చెప్పడం బాగుంది. తమ పిల్లలు తనకంటే గొప్పవారు కావాలన్న ఆలోచన కన్నవారికి ఉన్నట్లే.. చెట్టుకు పిట్టకు ఉన్న అనుబంధాన్ని పరిశీలించినప్పుడు చెట్టూ కోరుకునేదీ అదే.. కీర్తి కాంక్షను.. మరేదో ప్రగతి సాధించాలన్న ఆలోచనతో ఎగిరొచ్చే పక్షులను కాపాడుమంటూ చందన్‌రావుగారు ఈ కవితకు ఓ మంచి ముగింపునిచ్చారు. చెట్టు, పిట్ట అనుబంధం పైకి కనిపించినా.. గురుశిష్య సంబంధం, తండ్రీకొడుకుల బంధం నర్మగర్భంగా ఆశావహ దృక్పథంతో ముచ్చటగా మూడు వాక్యాల్లో ఎంతో మంచి సందేశాన్నిచ్చారు.

''వాయులీనం'' కవితలోనూ.. కవి తాత్వికతను చాటారు. రోజూ ఎగిరే పిట్ట ఆకాశం తనదనుకోదనీ.. రోజూ ఈదే చేప సముద్రం తనదనుకోదనీ.. రోజూ వచ్చే పొద్దు దునియా తనదనుకోదనీ.. చెబుతూ రోజూ శ్వాసిస్తూ.. నిశ్వాసిస్తూ మనిషి అంతా తనదేననుకుంటాడని గుర్తు చేశారు. అయితే ఇక్కడిన్నాళ్లు.. ఇన్నేళ్లు పీల్చుకున్న ఊపిరిని ఇక్కడే విడిచిపోవాలి మిత్రమా! అంటూ జీవన సత్యాన్ని తాత్వికంగా తెలియజెప్పాడు.

ఉచ్ఛ్వాస నిశ్వాసాల నడుమదే జీవితమైతే జీవితమనే కాగితం.. కాలమనే నుడిగాలికి ఎగిరిపోనివ్వని ఓ బరువైన రాయిలాంటి పరాయితనమే వేదాంతమేమోనని "ఏమో" కవితలో కవి తమ సందేహాన్ని వ్యక్తపరిచారు. వీలైనన్ని జ్ఞాపకాలను తుడిచేసుకోసుకోవాలని హితవు పలికారు. చివరకు మిగిలేది మనలోంచి బైటికొచ్చే ఒక వెచ్చని నిట్టూర్పేనని తేల్చి చెప్పారు. ఈ కవితలో కవి చందన్‌రావుగారిని ఓ తాత్వికుని, వేదాంతిని చూస్తాం.

మొగుడూ, పెళ్ళాం.. ఇద్దరూ పండితులే.. పదాలకు అర్థాలు రాసిన నిఘంటు కర్తలే.. పెళ్ళై దశాబ్దాలు గడిచినా ఒకరికొకరు ఇప్పటికే అర్థంకావడమే లేదని "డిక్షనరీ" కవితలో చమత్కరించారు.

ఇందూరులో జంటకవులుగా ప్రశంసలందుకున్న చందన్‌రావు, కందాళై రాఘవ చారి గారలు ఒకరిపై మరొకరికి స్నేహం, సాహితీ బంధం గొప్పది.. ఇద్దరు కలిసి ఇందూరులో అందించిన సాహితీసేవ అభినందనీయమైంది. మిత్రుడు కందాళై గారిపై చందన్‌రావుగారికి ఉన్న ప్రేమను, స్నేహాన్ని ప్రకటిస్తూ "కందాళై" పేరుతో రాసిన కవితలో.. కందాళై వ్యక్తిత్వాన్ని అక్షరాల్లో ఆవిష్కరించారు. అచ్చమైన స్నేహితుడు– స్వచ్ఛమైన సన్నిహితుడని కొనియాడారు. జీవనయోగి.. మానస విరాగి. పైకి సంసారి.. లోన సన్యాసి అంటూ చమత్కరించారు. పంచకడితే పురోహితుడు– పంచాంగం విప్పితే జ్యోతిష్యాచార్యులు కందాళై గారంటూ కొనియాడారు.

"ఆమె" కవితలో అర్ధాంగిని ఉన్నతంగా ఆవిష్కరించారు. రెండు వాక్యాల్లో.. రాయబడిన కవిత చాలా చిన్న కవిత.. అయినా పెద్దవిషయాలనే తెలియజెప్పే కవిత ఇది! రాత్రి ఆ కాసేపే ఆమె నీకు భార్య.. మిగతా అంతా తల్లే కదా! అని చెప్పడం బాగుంది. భార్యగ.. తల్లిగా ఆమె అందించే సేవలను చక్కగా తెలియజేశారు.

సహృదయ సాహితీమూర్తి డా॥ ఆయాచితం నటేశ్వర శర్మగారి రమ్యాక్షర వర్షంలో తడిసి ముద్దై ..గౌరవంగా "అమృతాక్షరాలు" శీర్షికతో ఓ కవితను రాసి ఇందులో పొందుపరిచారు. ఆకాశంనుండి రాలిజారిన మంత్రాక్షతలు.. ఆ అక్షరాలు అంటూ డా॥ నటేశ్వరశర్మగారి అందమైన దస్తూరిని అభినందించారు. ఒక మహర్షి రుద్రాక్షలు.. నవజీవనంలో నవ్వే జీవాక్షరాలు.. ఆ బీజాక్షరాలు అంటూ కొనియాడారు.

ఇల్లంటే.. ప్రేమలు అల్లుకున్న గూడు.. మమతలు కలిపిన కమ్మని కూడు అంటూ "ఇల్లంటే" కవితను రాశారు. జీవితంలో ఒకసారే కట్టుకునేది ఇల్లు.. ఇల్లంటే జీవన సాఫల్య పురస్కారమేనని అభిప్రాయపడ్డారు.

డా॥ సి.నారాయణరెడ్డి గారంటే అమితంగా అభిమానించే కవి చందన్‌రావు గారు "మా నాయన సి.నారాయణ" అంటూ ఓ కవితకు రూపమిచ్చారు. తండ్రీ! నీ రూపం– తెలుగుతనానికి ప్రతిరూపం.. సభావేదికపై విరిసిమెరిసే ఇంద్రచాపం అని సినారెను అభివర్ణించారు.

"సమీక్ష"పేరుతో రాసిన కవితలో కవి చందన్‌రావుగారు ఈ పుస్తకాన్ని వెలువరించిన సందర్భంగా తన మనసులోని భావాలకు అక్షర రూపమిచ్చారు. అందరి కవిత్వాన్ని చదివి..తన్మయత్వం పొందే చందన్‌రావుగారు.. కవిగా యాభై ఏళ్లు వచ్చాక.. మనిషిగా డెబ్భై ఏళ్ళువచ్చాక.. ఇప్పుడో పెద్ద అనుమానం.. నేను కవినేనా? నాది కవిత్వమేనా? "పుస్తకం వెయ్యు– పుస్తకం వెయ్యు.. అని నన్ను నలిపిన మిత్రులందరికీ తగిన శాస్తి చేయాలనుకొని.. అచ్చయిన నా కవిత్వ పుస్తకాన్ని అందిస్తున్నా.. ఇక నా కవిత్వాన్ని సమీక్షించుకొండి అంటూ సవినయంగా కోరిన చందన్‌రావుగారి కవిత్వాన్ని సమీక్షించడం నా భాగ్యంగా భావిస్తున్నాను. చందన్‌రావు గారికి కవిత్వంపై పూర్తి అవగాహన ఉంది. కవిత్వాన్ని కన్నీళ్లు తుడిచే కవిత్వంగా.. కవిత్వమంటే చూపుడువేలని.. కవిత్వమంటే పైపై మెరుపుల ప్యాకేజ్ కాదు అంటూ ఈ గ్రంథంలో ఓ కవితను పొందుపరిచారు. కవిత్వమంటే అసలు సరుకు అనీ.. కవిత్వమంటే కమిట్‌మెంట్ అనీ.. కవిత్వమంటే పుండు మీద ఆయింట్‌మెంట్ అని చెప్పడం బాగుంది. గత యాభై ఏళ్లుగా ఆయన సాహితీయానంలో.. రాసిన ఎన్నో కవితలను.. నేడు ఈ పుస్తకంలో నిక్షిప్తం చేసి.. సుగంధ భరితంగా కవితా చందనాలుగా మనకు అందించడం ఆహ్వానింపదగింది. అయితే రాశిపరంగా కాక వాసిపరంగా మేలిమి ముత్యాల్లాంటి కవితలకు మాత్రమే ఇందులో చోటు కల్పిస్తే బాగుండేదన్న అభిప్రాయం మనకు కలిగే అవకాశమున్నప్పటికీ.. చందన్‌రావుగారి కవిత్వమంతా ఒకచోట చదివే అవకాశం కల్పించారన్న సంతృప్తి కలుగుతుంది.

అయిదు దశాబ్దాలకైనా ఓ పుస్తకరూపంలో తమ కవిత్వాన్ని అందించిన కవి వి.పి.చందన్ గారికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.

– దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

సేవా పురస్కార గ్రహితలతో అతిథులు డా॥పోరెడ్డి రంగయ్య, ఎల్. రామ్మోహన్, యస్. భీంరెడ్డి, ఖుస్రోనాఖాన్, బైస దేవదాసు, డా॥నందిని సిధారెడ్డి, దాసరి దయానంద్‌రెడ్డి, వి. వెంకటేశ్వర్లు, టి. శ్రీనివాసరావు, మల్లెఖేడి రాములు.

## 'ఆర్టీసీ ప్రగతిలో డ్రైవర్ల పాత్ర కీలకమైంది'

### -ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 24: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రగతిలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమైందని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పేర్కొన్నారు. తెలంగాణ భాషా సాం స్కృతిక సంస్థ సౌజన్యంతో మహాకవి సినారె కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 18న రవీంద్రభారతిలో రోడ్డు భద్రతా వారోత్సవాలు 2024 సందర్భంగా ప్రమాద రహిత ఆర్టీసి ఉత్తమ డ్రైవర్లకు సేవా పురస్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు.

ప్రమాదాల విషయంలో దేశంలోనే అతి తక్కువ శాతంగా నమోదై చరిత్ర సృష్టిస్తుందన్నారు. డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఆర్టీసీకి మేలు చేస్తున్నారన్నారు. మహాకవి సినారె కళాపీఠం సంస్థ అధ్యక్షులైన మల్లెకెడి రాములు ఓ డ్రైవర్‌గా ఉంటూ తోటి డ్రైవర్ల ప్రతిభను గుర్తించి సత్కరించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీకి డ్రైవర్లు ఆదాయ వనరులని, డ్రైవర్లు లేకపోతే ఆర్టీసీ లేదని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తు ఎంతో కృషి చేస్తున్న డ్రైవర్ల కుటుంబాలకు సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. దొక్కు బస్సులు ఇవ్వకుండా మంచి బస్సులు ప్రవేశపెట్టి డ్రైవర్లకు, ప్రయాణీకులకు ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత యాజమాన్యానిదేనని తెలిపారు. చదువుతో సంబంధం లేని నైపుణ్యం ప్రాదాన్యత గలిగిన డ్రైవర్ ఉద్యగంలో ఎంతో బాధ్యతతో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లను అభినందించారు.

నేటినిజం పత్రిక సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతూ బస్సు నడు పుతు ఎన్నో ప్రమాదాల బారి నుండి చాకచక్యంగా తప్పించుకుని ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన సంఘటనలు వున్నాయని, ఇటీవల డ్రైవర్‌కు చాతిలో తీవ్ర నొప్పి రావడంతో వున్నపలంగా బస్సును ప్రక్కన ఆపి ప్రయాణికుల ప్రాణాలు కాపాడి తను ఊపిరి వదిలాడని అన్నారు. డ్రైవర్ వృత్తి కత్తిమీది సాములాంటిదని అలాంటి వృత్తిలో కొనసాగుతున్న డ్రైవర్లను సత్కరించుకోవడం గొప్ప విషయమని అన్నారు.

ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుస్రోఫా ఖాన్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్. భీంరెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ టీఎస్‌రావు, కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్. రాంమోహన్, ప్రముఖ సంఘ సేవకులు దాసరి దయానందరెడ్డి, తేజసంస్థ అధ్యక్షుడు డా॥ పోరెడ్డి రంగయ్య, సికింద్రాబాద్ పరిధి ఆర్టీసీ డిపో మేనేజర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తేజ సంస్థ అధ్యక్షుడు డా॥పోరెడ్డి రంగయ్య సభా సమన్వయం చేశారు. 11 మంది ఉత్తమ డ్రైవర్లైనఆర్. సురేష్– హకీంపేట డిపో, బి. వెంకటేశ్వర్లు– మేడ్చల్ డిపో, ఎం.రమేష్– కుషాయి గూడ డిపో, సి.హెచ్.వి.ఆర్. రెడ్డి– రాజిగంజ్ డిపో, బి. స్వామి– ఉప్పల్ డిపో, సి. నరసింహ, –మియాపూర్ డిపో, సురేష్– కంటోన్మెంట్ డిపో, జి. సమ్మయ్య– హెచ్‌సియు డిపో, సి.ఎన్.రాము – కూకట్‌పల్లి డిపో, పి. కృష్ణారెడ్డి– చెంగిచెర్ల డిఎ, ఎం.డి. అజీజ్– జీడిమెట్ల డిపోలకు జ్ఞాపిక, శాలువాతో పాటు నగదు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. సంస్థ కార్యదర్శి సుమిత్ర వందన సమర్పణ చేశారు.

నృత్య ప్రదర్శనతో అలరించిన కుమారి శర్వాణిశ్రియ, గుణస్ఫూర్తిలను సత్కరిస్తున్న అతిథులు.

## సామాజిక దృక్పథంతో సాహిత్యం రావాలి-నిఖిలేశ్వర్

హైదరాబాద్, ఏప్రిల్ 24: (నేటినిజం ప్రతినిధి):వ్యక్తి కేంద్రంగా సాహిత్యం వస్తున్న తరుణంలో సామాజిక దృక్పథంతో సాహిత్యం రావాలని ప్రముఖ విప్లవకవి నిఖిలేశ్వర్ అన్నారు. 'హెరుగాలి' కవితా సంపుటి ఆవిష్కరణ శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక రకాలుగా చీలిపోయి ఉన్న సమాజానికి శాంతారావు తనదైన దిశానిర్దేశం చేశారని అన్నారు. వీక్షణం సంపాదకులు వేణుగోపాల్ మాట్లాడుతూ సమకాలీన ఘటనలకు, పరిణామాలకు అనివార్య పర్యవసానం, తన సుధీ

మాతృ 'వంద'నం పేరుతో ప్రతిష్టాత్మకంగా తెలుగు విశ్వ విద్యాలయం 70 ఏళ్లపైబడ్డ షష్టిపూర్తి మహిళా సాహితీ మూర్తులను గత రెండు ఏడాదులుగా సత్కరిస్తుంది.

ఈ సంవత్సరంతో 100 మంది పూర్తి అవుతున్నారు. మాతృ 'వంద'నంకి సంపూర్తి అర్థం చేకూరిందని ఉపాధ్యక్షులు తంగెడ కిషన్ రావు గారు సంతృప్తిని వ్యక్తపరిచారు. తమ విశ్వ విద్యాల యం చేసిన ఈ అపురూప కార్యక్రమం చరిత్రలో లిఖించతగ్గదని రిజిస్ట్రార్ భట్టు రమేష్ గారు కొని ఆడారు. తెలుగు సాహితీ జగత్తులో ఈ కార్యక్రమం మహిళలసాహితీ మూర్తులకు స్ఫూర్తిని కలిగిస్తుందని బాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా మామిడి హరికృష్ణ గారు అన్నారు.

అయినంపూడి శ్రీలక్ష్మి, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాణి నల్లమోతుల నిర్వహణలో ఈ కార్యక్రమం ఈ నెల 30 న ఎన్టీఆర్ కళా మందిరంలో నిర్వహిస్తున్నారు.

–డా. సమ్మెట విజయ,విశ్వైక

## గౌరి తంగవేలు గారు

వయసు 94 ఎం ఏ ఇంగ్లీష్ లిటరేచర్, ఎల్ ఎల్ బి చదివారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల ఉపన్యాసకురాలు. తన సర్వీసులో అనేకమంది విద్యావంతులను తయారు చేశారు. 1990 లో పదవీవిరమణ చేయకముందు సికింద్రాబాద్లో ఉన్న కీస్ హైస్కూల్ ఎడ్యుకేషన్ సొసైటీ కి సభ్యురాలు,తర్వాత సెక్రెటరీ గా ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇప్పటికీ సేవలందిస్తున్నారు .అవసరమైనపుడు వెళ్లి వస్తారు.అప్పుడప్పుడు వ్యాసాలు రాసినా ప్రముఖ స్థానాలలో ఎదిగి ఒదిగిన పిల్లలను తయారు చేయడమే

## బుగ్గారపు సులోచన గారు

వయసు 85 సంవత్సరాలుపలు గ్రంథాలను పట్టించిన వీరి రచనలు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర చరిత్ర గాన రూపంలో. అముద్రితాలు శ్రీరామ అష్టోత్తర నామాలు, శ్రీకృష్ణ అష్టోత్తర నామాలు, శివ అష్టోత్తర నామాలు, 50 భక్తి పాటలు,10 జానపద గేయాలు, 10 కవితలు, ధర్మపురి పెద్దమ్మ చరిత్ర వంటి పలు రచనలు, పాటలు రచించారు

## డా .విజయలక్ష్మి ధార గారు

వయసు 78ఎంఎస్సీ ఎన్వీల్డ్ పిహెచ్డి చేసిన విశ్రాంత ఉపన్యాసకులు రచనలు పోతన భాగవతంలో భౌతికశాస్త్ర అంశాలు శ్రీ విష్ణు నామ సంకీర్తనం పుడమితల్లి సోదరీ నివేదిత బుర్రకథ వంటి పది పుస్తకాలు రచించారు ఆంధ్ర యూనివర్సిటీ బెస్ట్ తీసేసి అవార్డు ఉత్తమ వ్యాస అవార్డు శ్రీ విష్ణు సంకీర్తనలకు శ్రీ వెంకయ్య నాయుడు గారి ప్రశంసా పత్రం అందుకున్నారు పలు భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు

## శ్రీమతి కె వరలక్ష్మిగారు

వయసు 76వీరి కలం నుంచి జీవనరాగం, మట్టి బంగారం, అతడు – నేను, క్షతగాత్ర, కథా స్రవంతి , పిట్టగూళ్లు కథాసంపుటాలు, ఆమె కవితా సంపుటి, తొలిజాడలు స్వీయ చరిత్ర, నెచ్చలి వెబ్ మ్యాగజైన్ లో జ్ఞాపకాలు, నాలుగు నవలికలు జాలువారాయి.. రేడియో ప్రసంగాలు అనేకం వచ్చాయి. వీరి రచనలపై ఎంఫిల్ పిహెచ్డీలు జరిగాయి. వీరికి చాసో స్ఫూర్తి, అమృతలత అపురూప, తెలుగు విశ్వవిద్యాలయ ధర్మనిధి, అప్పాజోష్యుల, గిడుగు రామమూర్తి వంటి పలు పురస్కారాలు కవిత్వానికి తానా, ఆటా, సుశీల నారాయణరెడ్డి, వంటి అనేక అవార్డులు సత్కారాలు పొందారు.

## మన్నె లలిత గారు

వయసు 76విశ్రాంత తెలుగు ఉపాధ్యాయిని. వచన కవితలు గేయ కవితలు కథలు వ్యాసములు కొన్ని పద్యములు గొలుసు కట్టు నవలలు నాలుగు ముద్రిత రచనలు. పదికి పైన వివిధ ప్రక్రియలలో రచనలు చేశారు.అముద్రితాలు 9 .2014లో కవిరత్న "బిరుదు తో పాటు 15 బిరుదులు అందుకున్నారు. పలు సంస్థలలో సత్కారాలు సన్మానాలు పొంది తెలుగు ,తెలంగాణ , ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకొని సన్మానాలు సత్కారాలు పొందారు.

## మాడభూషి లలితా దేవి గారు

వయసు 76విశ్రాంత తెలుగు పండిట్ .భర్త కీ.శే.మాధభూషి రంగాచార్యులు గారు వీరి పేరుమీద 2004 " మాడభూషి రంగాచార్య స్మారక సంఘం" ఏర్పాటు చేసి ప్రతీ ఏడాదీ ఈ సంస్థ ద్వారా ప్రముఖ కథా రచయితలకు నగదు, జ్ఞాపికలతో "మాడభూషి రంగాచార్య స్మారక పురస్కారం" ఇస్తున్నారు. తెలుగు కథ ఆవిర్భావం , పరిణామక్రమంపై ప్రసంగాలు పుస్తకాలుగ , పన్నెండు మంది వరిష్ఠ కథకుల పై సుదీర్ఘ సమగ్రపరిశోధనా వ్యాసాలరచన "నేటి కాలపు మేటి కథకులు", బాలకథామంజరి, ప్రచురించారు. పాఠశాల విద్యార్థులకు తెలుగు కథలపోటీ, కథాశిక్షణా శిబిరం నిర్వహించి వారిచే కథలు రాయించి, బహుమతులు ఇవ్వటం ఇరవై ఏళ్ళుగా జరుగుతున్నాయి .

## ముదిగొండ మల్లీశ్వరి గారు

వయసు–76ఎం ఏ తెలుగు చేశారు. రచనలు శ్రీ మంగళ గౌరీ వ్రత కథ, దేవీ పంచస్తవి, శ్రీ లలిత నామ రాగమాలిక, శివానందలహరి శ్లోకాలకు వంద పాట లు, తాతగారు రాసిన శంభు శతకానికి తాత్పర్యం, రచన 5 సీడీలు, బ్రెయిలీ లిపిలో పాఠ్యపుస్తకములు, కథలు రాసారు. సీనియర్ సిటిజన్ ఫారం లో వైస్ ప్రెసిడెంట్ గా జాయింట్ సెక్రటరీగా చేసిన సేవలు, వరల్డ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలో చోటు, అన్నమయ్య కళావేదిక, త్యాగరాజ కళా పీఠం సాంస్కృతిక సాంఘిక సంస్థ సన్మానం, శ్రీ శైవ మహాపీఠం వారిచే కాంస్య నంది, సద్గురు శివానందమూర్తి నారాయణరెడ్డి, గరికపాటి సత్కారాలు సంగీత నిలయ శ్రీ భారతి పురస్కారం, కుర్తాళం పీఠాధిపతి అభినవ మొల్ల గా బిరుదు అందుకున్నారు.

## డా బి .ఉమాదేవి జంధ్యాల గారు

వీరి వయస్సు 76 సం. M. A; B.Ed; Ph. D ఆ చేసారు.

వీరు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. అధ్యాపకురాలిగా 34 ఏళ్ళ అనుభవం వీరిది.వీరి సిద్ధాంత గ్రంథం :ఆధునిక ఆంధ్ర కవిత్వము– స్త్రీ .నది మాసపత్రికలో 6 సంవత్సరాలు ఫీచర్స్, సమీక్షలు రాసారు. మూడు శతకాలు, ఒక గజల్ మాలిక వెయ్యికి పైగా సందర్భోచిత పద్యాలు. 100 ఛందస్సులలో వందపద్యాల రచన. 204 పాదాల ఉత్పల మాలిక రాసారు. పలు అవధానాలలో పాల్గొన్నారు. ఆకాశవాణి విజయవాడలో సాహిత్యోపన్యాసాలు నిర్వహించారు.

## డా. ప్రభల జానకిగారు

వీరి వయస్సు 76సం.లు. వీరు వనపర్తి ఆస్థాన విధ్వాంసులు కీ.శే. నెమలూరి వేంకట శాస్త్రి గారి మునిమనవరాలు. వీరు M.phil లో గోల్డ్ మెడల్, PhD, D Litt డిగ్రీ చేసారు.2020లో శ్రీనాధుని సాహితీ ప్రస్థానంపై మరొక D.Litt సమర్పించారు. నటన, నాటక దర్శకత్వాలలో డిప్లమో, జర్నలిజంలో డిప్లమో, కర్ణాటక సంగీతంలో సంగీత శిరోమణి, బిఈడి సాధించారు వేదిక్ ఆస్ట్రాలజీలో ఎంఏ డిగ్రీ తీసుకున్నారు. ఆకాశవాణి విశాఖపట్నం బి హై గ్రేడ్ నాటక కళాకారిణి. ఢిల్లీ ఆకాశవాణిలో క్యాజువల్ న్యూస్ రీడర్ గా చేశారు. భక్తి పదంలో ప్రస్థాన త్రయం, సరస్వతీ నమస్తుభ్యం, పద్య పద కవితా వారధి, విశ్వనాథ విషాదాంత నాటకాలు, మహాభారత ప్రమాదావలోకనం వంటి 9 అద్భుత రచనలను సాహితీ లోకానికి అందించారు. ఎన్నో పురస్కారాలను అందుకున్నారు.

## మున్నంగి లలితకళ గారు

వయస్సు 75 సం.లు.వీరి తండ్రి గారు కీ॥శే॥ సింగరాజు గంగారావు గారు నవల, నాటక రచయిత మరియు జ్యోతిష్య శాస్త్ర ప్రవణులు. వీరు బీఏ, బీఈడి చేసారు.ఉపాధ్యాయురాలిగా వృత్తి బాధ్యతలు నిర్వహించారు.

రెండు శతకాలు, కథలు,ఒక గేయకావ్యం. శ్రీమద్ రామాయణం ద్విపద కావ్యం, నిత్యపారాయణ గ్రంథం వంటి అనేక సాహితీ రచనలు చేశారు. "పద్యగాన సుధ" కార్యక్రమం, కథలు, ప్రవచనాలతో యూట్యూబ్ ఛానల్ నిర్వహస్తున్నారు.ఆకాశవాణిలో భక్తి శతకాలకు వ్యాఖ్యానాలు చేసారు.శైవ మహాపీఠం వారిచే ఉగాది పురస్కారం,కాంస్య నంది పురస్కారం అందుకున్నారు.

## సత్యవాణి గారు

వీరి వయస్సు 76 సం.లు 'భారతీ యం సత్యవాణి' అంటూ పెద్దవాళ్లకు, "అమ్మమ్మ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్", "నానమ్మ ఆఫ్ తెలంగాణ" అంటూ పిన్నలకు వీరు సుపరిచితులు. వీరు సౌశీల్య అకాడమీ ద్వారా రెండు కోట్ల మంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. 'భారతీయం' అనే సంస్కరణోద్యమం ద్వారా జాతీయ భావాలను పెంపొందిస్తున్నారు. మియాపూర్ లోని 'శ్రీ ధర్మపురి క్షేత్రాన్ని' మానవ ధర్మ శిక్షణా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. దైవభక్తి, దేశభక్తి, సమాజ సేవ మూడు ఒకటే అంటారు.ప్రజ్ఞా నారీమణి, సంస్కార భారతి, అభినవ దుర్గాబాయి వంటి బిరుదులతో పాటు అక్కినేని జీవన సాఫల్య పురస్కారం, స్వర్ణ కంకణం, ధ్యానా కృష్ణశాస్త్రి గారి పురస్కారాల వంటి పెక్కు పురస్కారాలను అందుకున్నారు.

## ఓల్గా గారు

వీరి వయస్సు 74 సం.లు.సుప్రసిద్ధ స్త్రీవాద రచయిత్రి. స్త్రీవాదాన్ని తెలుగు ప్రజలకు ఒక సిద్ధాంతంగా, ఒక జీవన విధానంగా పరిచయం చేస్తూ అనేక కథలు, కవిత్వాలు, నవలలు, అనువాదాలు, నాటకాలు, విమర్శ, పాటలు మొదలైన అన్ని ప్రక్రియలలో రచనలు చేశారు. స్వేచ్ఛ నవల, మానవి, గమనమే గమ్యం, రాజకీయ కథలు వంటి అనేక రచనలు చేశారు. రెండు సార్లు కీర్తి పురస్కారం అందుకున్నారు. రామినేని ఫౌండేషన్, విష్ణుభట్ల, సుశీల నారాయణరెడ్డి వంటి అనేక పురస్కారాలను అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెక్కు ప్రపంచ మహిళా సదస్సులలో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో వీరిది విశిష్ట స్థానం.

## డా .మరుదాడు అహల్య దేవి గారు

వీరి వయస్సు 74 సం.లు.వీరు కదంబమాల, పంచపదుల మాలిక, శ్రీ రుబాయిలు వంటివి రచించారు.రుబాయీలు, నానీలు, వచన కవితలు, గజల్స్, ప్రపంచ పదులు, మెరుపులు, తేనియలు, కిటుకులు, శ్రీపదాలు, ఇష్టపదులు, హైకూలు, వ్యంజకాలు వంటి వివిధ ప్రక్రియల్లో 10, 000 పైగా రచనలు చేశారు. అవి అముద్రితాలు. ఆధ్యాత్మిక రత్న, జ్యోతిష శిరోమణి వంటి బిరుదులు పొందారు.

## చాడా లలితాదేవి గారు

వీరి వయస్సు 74 సం.లు. M.A,B.O.L చేసారు. అధ్యాప కురాలిగా 38సం॥లుపనిచేసి 2007లో పదవీ విరమణ చేసారు. వీరు ఒక కవితా సంకలనము, అష్టోత్తరగేయ మాలిక, శతకము, ఒక కథాసంపుటి, భక్తిగీతాల, సి.డిని వెలువరించారు. ఆకాశవాణి హైద్రాబాద్ లో సూక్తిసుధ , వనితావనిలో ప్రసంగాలు చేసారు. వీరు హరిదా సంఘమువారిచే విశిష్ఠ రచయిత్రి ,రాంబత్రి ట్రస్ట్ చే ఉత్తమ రచయిత్రి, ఇందూర్ అపురూప అవార్డ్ వంటి ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. ఐద్వా ,ప్రగతిశీల–వారి కథల పోటీలలో బహుమతులను అందుకున్నారు.

## డా. అరుణ వ్యాస్ గారు

వీరి వయస్సు 73 సం.లు. ఆంగ్లము, సంస్కృత భాషల్లో ఎంఏ చేశారు. సంస్కృతంలో డిప్లమో చేసి, రామాయణం పైన పిహెచ్డి చేశారు. 'మన భవితవ్యం' మొదలు తెలుగులో ఏడు రచనలు చేశారు. Ramayana, A thousand hoods అనే ఆంగ్ల రచనలు చేశారు. వేయిపడగలు లోని 10 చాప్టర్లను ఆంగ్లంలోకి అనువదించారు. వీరి రచనలన్నింటినీ టీటీడీ ప్రచురణ, సంస్కృత ప్రచార సమితి, తెలుగు అకాడమీ వంటి పేరున్న సంస్థల వారే ప్రచురించాయి. యూనివర్సిటీ కీర్తి పురస్కారం తోపాటు ఆనాటి ముఖ్యమంత్రి చేతులమీదుగా విశిష్ట మహిళా పురస్కారం, సాహిత్య విమర్శకుగాను వాసిరెడ్డి సీతాదేవి పురస్కారం వంటి ఎన్నో పురస్కారాలను అందుకున్నారు.

## పద్మజవాణి పసుమర్తి గారు

వీరి వయసు 73సం.లు.వీరు రహదారులు భవనముల శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసిన తొలి మహిళా ఇంజనీర్సాహిత్యంలోనూ సేవలోను ముందున్నారు .వీరి కథలు అనేక వార, మాస పత్రికలలో వచ్చాయి. కవిత్వంలోనూ, కథలలోను అట్టడుగు వర్గాలైన కూలీల జీవిత చిత్రణ కు ప్రాముఖ్యత ఇచ్చేవారు.ఆకుపచ్చని సంతకం అనే కవిత్వ పుస్తకం ముద్రితమైంది. మరో రెండు రచనలు ముద్రణలో ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం ఆకాశవాణి కార్యక్రమాలకు మీరు ఎన్నో వ్యాసాలు రాశారు.రెడ్ క్రాస్ సొసైటీ, ద్వారా వృద్ధులకు, వికలాంగుల పాఠశాలలకు సేవలను అందిస్తున్నారు. సెంటర్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ సెక్రటరీగా సేవలను అందిస్తున్నారు.

## శోభాదేవి రేవూరు గారు

వీరి వయస్సు 73 సం.లు.బిఏ తెలుగు చేశారు. అన్నమయ్య గారి సంకీర్తనలు, భక్తి సామ్రాజ్యము వారి జీవితానికి సంబంధించిన రచనలతో పాటు, సంభవామి యుగేయుగే వంటి అద్భుత రచనలు వెలువరించారు. సప్తగిరి, ఆరాధన వంటి మాసపత్రికలలో 60 కి పైగా వ్యాసాలు రాశారు. ఆధ్యాత్మిక అంశాలపైన పలు వేదికలలో ప్రసంగించారు. ఆనాటి గవర్నర్ గారి చేతుల మీదుగా సత్కారము అందుకున్నారు. మరికొన్ని ప్రముఖ సంస్థల వారిచే ఘన సన్మానాలను పొందారు. కేంద్ర ప్రభుత్వ సాం స్కృతిక శాఖ వారి సీనియర్ ఫెలోషిప్ ను అందుకున్నారు.

## మీనా ఖోండ్ గారు



వయసు 73 సంవత్సరాలుబి. యస్సి., బి.ఎడ్. చేసారు.

ప్రధానోపాధ్యాయిని గా పనిచేసారు. 27 సం.ల నుంచి మరాఠి, హిందీ భాషల్లో కథలు, కవితలు, లలిత లేఖలు, వ్యాసాలు రాస్తున్నారు. నాగూర్ ఆకాశవాణిలో కథలు, కవితలు ఎన్నో ప్రసారమయ్యా యి.వీరు 5 రచనలను ప్రచురించారు. మరో మూడు రచనలు ప్రజలకు సిద్ధంగా ఉన్నాయి.వీరి మొదటి పుస్తకం 'పిలక బ్రాహ్మణుడు' (పిల్లల కథలు) అత్యంత ప్రజాదరణ పొందింది. బాల్ సాహిత్య సమ్మేలన్ పురస్కార్, నాగపూర్ వంటి పురస్కారాలను అందుకున్నాం

## యర్రంశెట్టి పాప గారు

వయసు 72 సం.లు. వీరి వ్యాసాలు 300 కి పైగా, నవలలు 12, కథలు 8 ,ఆకాశవాణిలో అనేక కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. అన్ని తెలుగు పత్రికలలో వీరి రచనలు వచ్చాయి. ఎమెస్కో వారు ప్రచురించిన 'పుణ్యభూమిలో ద్రౌపతి'కి ఉత్తమ గ్రంథ పురస్కారం లభించింది. ఈనాడు వసుంధరలో వీరి ఇంటర్వ్యూ వచ్చింది .నవ్యాంధ్ర రచయితల సంఘం అడ్వైజర్ కమిటీ మెంబర్ వంటి పనులు నిర్వహించారు. లయన్స్ క్లబ్, సిలికానాంధ్ర వారి పురస్కారాలు ఎన్నో వీరు అందుకున్నారు.

## కుసుమ ఉప్పలపాటి గారు

వీరి వయస్సు 71 సం.లు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎం ఏ హిస్టరీ చదివారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ నుండి కర్ణాటక సంగీతంలో, ఎం ఏ చేశారు. యోగా ఇన్స్ట్రక్టర్. సంస్కృత కోవిద, కంప్యూటర్ డిప్లమా కోర్సులు పూర్తి చేసారు. హోమియో డిప్లొమాచేశారు. ముఖ్యంగా పద్య, గజల్ కవయిత్రి. సీసపద్యాలతో 'రామవాక్కు' శత శతకం రికార్డు లో చోటు దక్కించుకు న్నది.వంద ఛందస్సులలో ఒక శతకం,ఒక కావ్యము, శతక నాటకము, ఒక గజల్ సంపుటి వెలువడింది. రెండు ముద్రణకి సిద్ధంగా ఉన్నవి. రెండు పాటల అఆ లు రిలీజు అయినాయి. ఆధ్యాత్మిక వ్యాసాలు రాస్తారు. అవధానాల్లో, ముషాహిరాల్లో పాల్గొంటారు.

## డా. జివి రాజేశ్వరి సుబ్రహ్మణ్యంగారు

వీరి వయస్సు 71 సం.లు.వీరు 300పైగా ఆధ్యాత్మిక సంకీర్తనలు రచించారు. వీరికి 'సకల దేవతా తాళ సంకీర్తనలు' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్నది. 300 మంది సభ్యులు గల భక్తి నీరాజన సంకీర్తన బృందం ఉన్నది. వీరంధరూ బృందా వనం, శ్రీశైలం, యాదగిరిగుట్ట, బాసర వంటి క్షేత్రా ఓలలో అష్టోత్తర శతగళ సంకీర్తనలు ఆలపించారు. రత్నాలయంలో వీరు సహస్ర గళ శ్రీనివాస సంకీర్తనలు ఆలపించారు. శివ సంకీర్తనలపై వీరికి ప్రపంచ రికార్డు కలదు.

## డా. ఆర్ సుమన్ లత గారు

వీరి వయస్సు 70 సంవత్సరాలు. ఎంఏ లో స్వర్ణ పథకం సాధించారు. నేషనల్ ఇంటిగ్రేషన్ స్కాలర్షిప్ అందుకున్నారు. రెండు పరిశోధన గ్రంథాలు రాశారు. హిందీ, తెలుగు, ఆంగ్ల భాషలలో 50కి పైగా పరిశోధన గ్రంథాలు రాశారు. కవితలు, కథలతో పాటు, హిందీ నుండి తెలుగు 5, తెలుగు నుండి హిందీకి 8 అనువాదాలు, సహానువాదాలతో కలిపి మొత్తం 24 అనువాదాలు చేశారు. 5గురు పిహెచ్డి విద్యార్థులకు రీసెర్చ్ గైడ్ గా వ్యవహరించారు. తిరుపతి బ్రహ్మోత్సవాలలో సుమారు 25 సంవత్సరాల పాటు హిందీలో ప్రత్యక్ష వ్యాఖ్యానం చేశారు. 'వాక్' పత్రికకు 24 సంవత్సరాలుగా విష్ణు సహస్రనామ గాథలు అనువదిస్తున్నారు. అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న వీరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలు అందుకున్నారు.

## ఝాన్సీ కె.వి.కుమారి గారు

వయస్సు71 సంవత్సరాలు. ఆకాశవాణి పెక్స్ గా 36 సంవత్సరాల అనుభవం రిటైర్ అయ్యాక పలు పదవులు నిర్వర్తించారు ..పిల్లల ప్రోగ్రాంలో అక్కయ్య కు ప్రేమ లేఖలు తో ఆబాలగోపాలాన్ని ఆకట్టుకున్నారు. కథ ,కవిత నాటకం, రూపకం ,వ్యాసం, గేయం, నానీలు, నవల, పత్రికా కాలమ్ వంటి అన్ని ప్రక్రియ లోనూ రచనలు చేశారు అనువాదాలు చేశారు పత్ర సమర్పణలు చేశారు. దాశరథి స్మారక బహుమానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ సాహితీవేత్త బహుమానం , కొలకలూరి విశ్రాంతమ్మ పురస్కారం, సాహిత్య రత్న పురస్కారం సమైక్య భారతి విశిష్ట ప్రతిభ మూర్తి అవార్డు, సినారే జీవన సాఫల్య పురస్కారం, ఏఎన్నార్ ప్రతిభా పురస్కారం వంటి అనేక జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలను పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం కూడా అందుకున్నారు.

## సంధ్య గోళ్ళమూడి గారు

వీరి వయస్సు 71 సం.లు.బికామ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో ఎం ఏ చేసి హిందీ పండిట్ చేసారు. ప్రస్తుతం పీపుల్ ఫర్ అర్బన్ ఆ రూరల్ ఎడ్యుకేషన్ అనే ఫ్యూర్ సంస్థ వైస్ప్రెసిడెంట్ . ఖజఖీఇ సంస్థ ద్వార విద్య, స్త్రీ సంక్షేమ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అనీలతిట సమయములో ఖజఖీఇ సంస్థ సెంటర్స్ ద్వారా అనేక మందికి వైద్య సేవ నిర్విరామంగా 40 రోజులు చేసారు. పంటలు పైర్లపై రచించిన వీరి రచన సాగుబడిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు ఆవిష్కరించారు. 1500 పైచిలుకు పద్యాలు రచించారు. వీరి రచనలు ఎక్కువగా ప్రజా సంక్షేమము, పర్యవరణము పైన సాగుతాయి. కృషి ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి 'ఐడియల్ గుడ్ సమరిటన్', పి.యం. ఆర్. అవార్డు, చిలకమర్తి నరసింహారావు అవార్డు వంటి ఎన్నో అవార్డులను అందుకున్నారు.

## డా పుట్టపర్తి నాగపద్మిని గారు

వీరి వయస్సు 70 సం.లు.వీరు పుట్టపర్తి దంపతుల చతుర్థ పుత్రిక. హిందీ లో పీ.హెచ్ డీ, తెలుగు ఎం.ఏ.తో డిప్లొమాలు చేసారు. ఇప్పుడు సంస్కృతం లో ఎం.ఏ. చేస్తున్నారు. వీరి రచనలు పలు ప్రక్రియల్లో హిందీ, తెలుగు భాషలలో ప్రచురితమయ్యాయి. అంతర్జాతీయ, జాతీయ కవితా సంకలనాలలో వచ్చాయి. దూరదర్శన్ , ఆఐఆ , హిందూ ధర్మం, జయ జయ శంకర మొ. టీ.వి. లలో ఎన్నో ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. గత 20 సంవత్సరాలుగా తిరుమల వేంకటేశుని బ్రహ్మోత్సవాల్లో ప్రత్యక్ష ప్రసార హిందీ వ్యాఖ్యతగా వాక్సేవలందిస్తూ ఉన్నారు. శివతాండవాన్ని హిందీ లోకి అనువదించారు. 'పుట్టపర్తి రచనల్లో భారతీయ సంస్కృతి ' అన్న పరిశోధన గ్రంథాన్నిసమర్పించారు. దేశ విదేశాలలో ఎన్నో పురస్కారాలను సత్కారాలను అందుకు న్నారు.

## డా.తిరుమల నీరజ గారు

వీరి వయస్సు70 సం.లు. మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ., పిహెచ్.డి. పట్టాలు పొందారు. తెలుగు, తమిళ, ఆంగ్ల, హిందీ భాషలలో నిష్ణాతలైన వీరు. జర్నలిజంలో పీజీ డిప్లొమా చేశారు. "జక్కన విక్రమార్కచరిత్ర" అనేది వీరి సిద్ధాంతగ్రంథవిషయం. ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో 16 ఏళ్లు, ఆదివారం అనుబంధంలో 9 ఏళ్లు, ఎమెస్కో పబ్లిషింగ్ హౌస్ లో 9 ఏళ్లు , జర్నలిస్టుగా 34 సంవత్సరాలు సేవల నందించారు. ఆంగ్ల, తమిళ గ్రంథాలను తెలుగు లోనికి అనువదించారు. ఇప్పటికీ ఆర్య సమాజ్ వారికి హిందీ గ్రంథాలను తెలుగులోనికి అనువాదం చేస్తున్నారు. తమిళ నిఘంటువును తెలుగు లోనికి తెచ్చే పనిలో ఉన్నారు. తమిళం లోని కంబరామాయణాన్ని తెలుగులోకి అనువదిస్తున్నారు.

ఐ లవ్ వాట్ ఐ డూ – ఐ డూ వాట్ ఐ లవ్ అనేది వారి నినాదం.

## డి. సుజాతాదేవి గారు

ప్రముఖ తెలుగు కథా రచయిత్రి. వయసు 80 .వీరు రచించిన ఆటలో అరటిపండు చిన్న పిల్లల కథాసంకలనానికి 2013 భారత సాహిత్య అకాడమీ పురస్కారము వరించింది.'ఆహ్వానం' తెలుగు సాహిత్య పత్రిక, ఆంధ్రమహిళా సభ పబ్లికేషన్స్ విభాగం, సీపీ బ్రౌన్ అకాడమీల్లో అసిస్టెంట్ ఎడిటర్గా పనిచేశారు. 25కు పైగా ప్రకటితమైన ఆమె రచనల్లో 18 పిల్లలవే.

రెండుసార్లు ఔఅఇఖీ వారిచే ,మాడభూషి మెమోరియల్, నన్నపనేని బాల సాహిత్య పురస్కారం, కోడూరి లీలావతి స్మారక బహుమతి వంటివెన్నో అవార్డులు సుజాత గారు అందుకున్నారు.

## బీనాదేవి గారు

బీనా దేవి అంటే ఒకరు కాదు. ఇద్దరు. భాగవతుల నరసింగరావు, బాలా త్రిపురసుందరి దేవి. వెరసి బీనా దేవిగా మనందరికీ సుపరిచితులు. చిన్నప్పటి నుండి నాన్నగారి దగ్గర ఉన్న ఇంగ్లీష్, తెలుగు సాహిత్యాలు చదివిన ప్రభావమే తన రచనలకు కారణం అంటారు. ఇద్దరం కలిసి రచనలు చేసాము కాబట్టి బినా దేవి అనే పేరే సరియైనది అంటారు వారు. కథలు, నవలలు, బినాదేవియం పేరుతో ఆటోబయోగ్రఫీ రచించారు. సాహిత్య అకాడెమీ అవార్డు, కథానిలయం రావిశాస్త్రి అవార్డ్ ఎన్నో అవార్డులను అందుకున్నారు.

## తెన్నేటి మాణిక్యంబ గారు

వీరి వయసు 100 సంవత్సరాలు. చదువుకున్నది 8వ తరగతి అయినప్పటికీ ఆవిడ అద్భుతంగా వయోలిన్ వాయిస్తారు. పలు కర్ణాటక మ్యూజిక్ కార్యక్రమాలు నిర్వహించారు. సంగీతం నేర్చుకునే వారికోసం సులువుగా ఉండడానికి 'సంగీత త్రయం' వారి అరుదైన కీర్తనలను, నొటేషన్ తో సహా చక్కగా అర్థమయ్యే విధంగా "వాగ్గేయలహరి" అనే పేరుతో ఒక అద్భుతమైన రచనను ప్రచురించారు. వారు రాసిన కథలు పలు పత్రికలలో ప్రచురి త మయ్యాయి. కుల మత పరిధిని దాటి వారు 200 మందికి సంగీత పాఠ

నాటి తరం వారి కథలు నేటి తరానికి

## కథల వంతెన

# చికాగోలో నానమ్మ

కథ

– బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త
కొలి చైర్మన్ టీసీ కమిషన్,
తెలంగాణ రాష్ట్రం
సెల్: 8331966987

2009లో రాసిన కథ

"చికాగోలో ఇంత చలిగా వుంటదని తెలువది. నేను ఇండియా పోతనే" అంది భూదేవి.

చికాగోలో ఉన్నప్పటికీ మనసంతా ఇండియామీదికి తమ ఊరిమీదికి కొట్టుకుంటుంది. పుట్టిన్నుంచి కలిసి జీవించిన జీవితం, ఇరుగుపొరుగు, అక్కచెల్లెల్ల పిల్లలు, బంధువులు... ఎందరో గుర్తుకొస్తున్నారు. ఎప్పుడు చూద్దామా అని ఆరాటంతో రోజులు గడుపుతున్నది భూదేవి. కోడుకు,

కోడలు, మనవలేమో ఇక్కడే ఉండాలి. నీ అంత్యక్రియలు కూడా ఇక్కడే... ఇండియాను మర్చిపో... అని పరిహాసాలాడుతుంటారు.

భూదేవి కొడుకు ప్రభాకర్ ఏదో స్టోర్స్‌లో పని చేస్తారు. కోడలు సుశీల ఏదో స్కూల్లో పని చేస్తోంది. మనవడు భరత్ ఇటీవలే చికాగోనుండి కాలిఫోర్నియాలో ఉద్యోగంలో చేరాడు. స్వప్న చికాగోలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుంది. డూటీకి బయలుదేరబోతూ సాక్సులు, షూస్ వేసుకుంటూ

నాన్నమ్మ మాటలు విని అంది స్వప్న...

"నానమ్మా! నువ్వు ఇక్కడే వుండాలె. అన్నయ్య నీకు గ్రీన్ కార్డు కూడ తెప్పించిండు కద" మనవరాలు స్వప్న గారాలు పోయింది.

స్వప్న నిటారుగా ఐదున్నర అడుగులుంటుంది. ఇండియన్ అమెరికన్ లకు ప్రతినిధిలా ఉంటుంది. రంగు కాస్త వేరుగాని తెల్లవారిలో, నల్లవారిలో ఒకరిగా కలిసిపోతుంది. సినిమాలో హీరోని డామినేట్ చేసే చురుకైన హీరోయిన్‌లా ఉంటుంది స్వప్న.

"ఈ చలికి ఇక్కన్నే పోతే ఎట్లనే" అంది నానమ్మ భూదేవి.

"నానమ్మా! నువ్వు పోతే ఇక్కడే అమెరికాలోనే అన్ని కర్మలు చేస్తాం. అయినా ఏంగాదు, వేమందరం బతుకుతలేమా? ఇది ముందే విండ్ సిటీ అని అమెరికాలో పేరుపోయింది. గాలి విపరీతం... చలి విపరీతం... మంచు విపరీతం... మిచిగాన్ సరస్సు నుంచి చల్లగాలులు ఎప్పుడూ వీస్తనే ఉంటయి.

కొడుకు కోడలు ఆమాటతో లోలోపల నవ్వుకున్నారు.

"... ఇంకా ఏం చూసినవ్ నానమ్మా! నిరుడైతే మైనస్ 20 డిగ్రీలకు టెంపరేచర్ పడిపోయింది. నవంబర్, డిసెంబర్ అంతా తెల్లారేసరికి మూరెడెత్తు మంచు కురిసింది. పారలతోటి నూకి నూకి కారు బైటికి తీసుటానికి గంట పడ్తుండె. నువ్వు ఎటుతిరుగపొయ్యేదున్నది చలిపెట్టటానికి, అంతా ఏర్‌కండీషన్ ఇల్లేనాయె" అంది స్వప్న.

కోడలు సుశీల కూడా అత్తను ఇక్కడే వుండమని అంది. కొడుకు ప్రభాకర్ కూడా ఇక్కడే ఉన్నప్పుడు ఇండియాకు ఎందుకు అని కోడలు అత్తను

సాధిస్తుంది. అయితే భూదేవికి ఇండియామీదే మనస్సు... తన జీవితమంతా అక్కడే గడిచింది. ఇక్కడ చావుకోసం ఎదురుచూస్తూ బతకడంతప్ప ఇక్కడ తనకు ఏముంది... అక్కడి చుట్టాలు పక్కాలు ఎట్లా ఉన్నారో చూద్దామనిపిస్తున్నది.

ఇక్కడుంటే ఏమీ తోస్తలేదు. ముచ్చట పెట్టటానికి కూడా ఎవరూ లేరు. గంపకింద కోడిని కమ్మినట్టు ఇండ్లదిండ్లనే తిరగాలె.

...ఇక్కడ అన్నీ మంచిగ ఉన్నయి కాని, మాట్లాడుటానికి మనుషులే దొరకరు. ఒకళ్లిద్దరిని కొడుకు కోడలు పరిచయం చేసిండ్రు. కాని వాళ్లతోని ఏం ముచ్చట పెట్టస్తది? వాళ్లదో తీర్గ బతుకు. మసదో తీర్గ బతుకు. వాళ్ళకు పెద్ద పెద్ద వ్యవసాయాలు, బిల్డింగ్‌లు, బిజినెస్‌లు ఉన్నయట. ఎన్నో గొప్పలు చెప్పుకుంటారు. అన్ని ఉన్నోల్లు ఇండియా ఇడిసిపెట్టి

> "భూదేవి ఆ విషయం తీసినప్పుడల్లా చర్చలు కొట్లాటదాక దారి తీస్తున్నాయి. నేను వచ్చి ఈల్ల నడుమ కొట్లాట పెట్టిచ్చినట్టయితంది. ఈ కాలం పిల్లగాండ్లు ఎవరి మాట వింటరు? ఎవరిష్టంవారిది."

ఇక్కడికి ఎందుకచ్చిన్రో... గొప్పలు చెప్పుకొనుడు తనకు రాదు... ఉన్న ముచ్చట చెప్పుకుంటే మనసు తక్కువ చేసి చూస్తరని కొడుకు, కోడలు, మనుమలు...

...ఇంటికాడి ముచ్చట్లు ఇక్కడ ఏవీ చెప్పద్దు. వెనుకటి విషయాలు చెప్తే పరువు తక్కువైతదని అంటరు. ఇగ ఇండియా ముచ్చట్లు ఏం చెప్పకపోతె మాట్లాడుకుంటానికి ఏముంటది?... తిన్నవా, పన్నవా, ఏం కూర, టీవిల ఏం జూసినవ్, డివీడీలల్లో ఏమేం సినిమాలు చూసినవ్ ఏయే సిటీలు తిరిగిన్రు... అని తప్ప ఇగ అడుగుటానికి ఏం లేదు. అర్థం కాకపోతే తెలుసుకొనుడు...

ఓసారి టీవీల బతుకమ్మ పండుగ గురించి వచ్చింది. చికాగోలో బతుకమ్మ పండుగ జరుపుకున్నరు. అందరం పోయినం. ఆరేడు వందల మంది ఆడపిల్లలు, పెద్దోల్లు, చిన్నోల్లు చాలామంది వచ్చిండ్రు. అందరు ప్యాంట్లు షర్టులు వేసుకొని డ్యూటీకిపోయే స్వప్నంత వయస్సున్నోల్లు కూడా చీరలు కట్టుకొని బతుకమ్మ ఆడుతుంటే ఇండియానే చికాగోకు తరలివచ్చినట్లు అనిపించింది. ఆటలపోటీలు, భోజనాలు, అందంగా పేర్చిన బతుకమ్మలకు ఎన్నోతీరుల బహుమతులు, ఉపన్యాసాలు, తెలంగాణ రాష్ట్రం కోసం ఏం చేయాలో... సూచనలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రందాక ఇది అమెరికా అని మరిచిపోయి ఎంతో ఆనందంగా ఉన్నామో... ఎన్నెన్ని పూలో... ఎన్నెన్ని రకాల బతుకమ్మలో... ల్యాప్‌టాప్‌లో బతుకమ్మ పాటలు వస్తుంటే ఎంత ఆనందంగా ఆడుకున్నరో...

మా అవతలి వాడవాళ్లు బతుకమ్మ గురించి అడిగిండ్రు. చిన్నప్పుడు బతుకమ్మ ఎట్ల ఆడుకుందురో సంతోషంగ చెప్పుమన్నరు. బతుకమ్మ కథ చెప్పి బొడ్డెమ్మ, బతుకమ్మ పండుగలు ఆడపిల్లలు పెళ్లి కాకముందు ఎట్ల ఆడుకుంటరో, పెళ్లయిన తర్వాత ఎట్ల ఆడుకుంటరో, బతుకమ్మ పండుగకు పెళ్లయిన యేడు అత్తగారు వెండికోలలు కొనిచ్చి ఆడుకుంటానికి తల్లిగారింటికి పోతనంటే ఎట్ల పంపిస్తరో... సత్తుపిండి ఎన్నిరకాలు చేసుకుంటమో... ఎన్ని రకాల పూలు పేరిస్తమో, ఎంతో ఉత్సాహంగా చెప్పింది. ఇంకా ఎన్నో జ్ఞాపకాలు కలిసి పంచుకోవాలనిపించింది.

... కొడుకు కోడలు వద్దని మాట మార్చిండ్రు. వెనకటి ముచ్చట్లు చెప్తే, పేదరికం బయట పడుతదని భయమట. తమ కులం తెలిసిపోతదట. అక్కడికి ఇక్కడేవో కులపట్టింపులు లేసట్టు దాసుడెందుకో... ఇక్కడ కులాలవారీగా అమెరికా తెలుగువాళ్ళ సంఘాలు చీలిపోయాయని వేరే కులాలవాళ్లను వేరే తీరుగా చూస్తారని అందుకే వాళ్లతో కలిసి తిరగలేకపోతున్నాం అని వాళ్లే అంటారు... నన్నేమో మాట్లాడొద్దంటారు... మనకులం పట్ల మనం గడిచివచ్చిన దారిపట్ల మనకు చిన్న చూపెందుకు? అని అడిగితే ఏదేదో మాట్లాడి నానోరు మూయిస్తారు.

వెనకటి కాలంల ఇట్లలేకుండె. ఏదుంటే అదే తిన్నం. ఉన్నకాడికి తృప్తిగ ఉన్నం. ఇప్పుడు ఎంత సంపాదించినా తృప్తి లేదు. ఉరుకుడు ఉరుకుడు. రోజొక తీరు ఏదేదో కొనుకొస్తరు. గంత గంత ధరవెట్టి గవన్ని కొనుడెందుకు అని మనవన్ని అంటే వెనకటి కాలం కాదు నానమ్మా! అని నవ్వుతడు మనవడు.

స్టోర్స్‌లో, మాల్స్‌లో, ట్రెయిన్‌లో, ఫ్లైట్‌లో, ఎగ్జిబిషన్‌లో, మ్యూజియంలో ఎక్కడ ఇండియావాళ్లు కలిసినా, ఎక్కడ బాకీ అడుగుతారో అన్నట్టు మొఖం అటుతిప్పుకుంటారు. కనీసం పలకరించరు. అదే అమెరికావాళ్లయితే ఎవరు కలిసినా హాయ్... హాయ్... అని నవ్వుతూ చెయ్యి ఊపుతూ సాగిపోతారు. ఇండియావాళ్లు తెలుగువాళ్లయినా మనం పలకరించినా దులుపుకొని పోతారు. ఈ ఇంతదానికి ఏందో తాము పుట్టిపెరిగిన జీవితాలు... తమ గతం తెలవద్దని... ఆరాటం ఎందుకో...

"ఒక యాదాది జీతం నాకియ్యిరా ఇండియాల ఇరవై ఎకరాలు మామిడితోట పెట్టిపిస్త అంటే, మనవడు నవ్వేది నవ్వుతడు. గిప్పుడు ఈ వయసుల ఇంకా మామిడితోట పెట్టిపిచ్చి సంపాదిస్తవా?" అని అంటరు.

"మీకేరా ఇరవై ఎకరాల మామిడితోట ఉంటే ఊల్లె మీకు ఎంత గౌరవం. ఒక మంచి బంగ్లా ఉన్నఊర్లె కట్టిస్తె ఇండియాలో ఎంత ఖదరు" అని అంటే...

"అక్కడ ఎవరుంటరు?" అని అడుగుతడు మనవడు భరత్.

"ఎవరుండకపోయినా మీరుకూడా మాకు పెద్ద తోట ఉందని, పెద్ద బిల్డింగు ఉందని సంతోషంగా చెప్పుకోవచ్చు. మీరు వాళ్లతోటి సమానంగా, ధైర్యంగా మేం ఎవలకు తక్కువ కాదని మాట్లాడవచ్చు" అంటే వినరు.

ఒకసారి దసరా అప్పుడు పండుగు మునుపు ఎట్ల చేసుకుందుమో మనవడి స్నేహితుడి తల్లిదండ్రులకు చెప్పబోతుంటే 'నానమ్మా పనుంది దా' అంటూ ఇంట్లకు పిలుసుకపోయిండు.

నానమ్మంటే స్వప్నకు ఎంతో గురి. స్వప్న పెళ్లిచేసుకోవడం లేదు. ఎవరినీ మెచ్చడంలేదు. నానమ్మనే స్వప్నను పెళ్లికి ఒప్పించాలని కొడుకు కోడలు దూటీలో నియమించారు. అందువల్ల వారిద్దరి మధ్య చనువు మరీ ఎక్కువ.

భూదేవి ఆ విషయం తీసినప్పుడల్లా చర్చలు కొట్లాటదాక దారి తీస్తున్నాయి. నేను వచ్చి ఈల్ల నడుమ కొట్లాట పెట్టిచ్చినట్టయితంది. ఈ కాలం పిల్లగాండ్లు ఎవరి మాట వింటరు? ఎవరిష్టంవారిది. మనవరాల్లో తన బాల్యాన్ని చూసుకుంటుంది నానమ్మ. నువ్వు ఆమెకే సపోర్టు చేస్తున్నవని కొడుకు, కోడలు గొణుగుతున్నారు.

"నానమ్మా! ఇక్కడున్నోల్లందరు బాగ వున్నోల్లు. ఇండియాల కూడ

మంచిగ బతికినోల్లు. వాల్ల కట్టు బొట్టు వేరె తీరు ఉంటది. భాష కూడ వేరె తీరుగుంటది" అంటడు మనవడు. స్వప్న ఎందుకు చెప్పకూడదు అంటుంది. ఎవరి భాష వాళ్ళు మాట్లాడాలి. ఒక భాష తక్కువ కాదు. ఒక భాష ఎక్కువ కాదు. చరిత్ర క్రమంలో ఆయా ప్రకృతి నైసర్గిక క్రమంలో సమాజాల మధ్య పరస్పర సంబంధాల్లో భాషలు పుట్టి పెరిగాయి. ఎవరో కావాలని ఇలాగే మాట్లాడాలని భాషను తయారు చేయలేదు" అని వాదిస్తుంది స్వప్న.

'స్వప్న ఎవరో పిలగాడ్ని ప్రేమించినట్టుంది. ఇంజనీరింగ్ చదివే టప్పుడు పరిచయమయ్యాడట! అప్పటినుంచి డేటింగ్‌లు పెట్టుకుంటూ కలుసుకుంటున్నారట... ఆ పిల్లగాడ్ని రెండుమూడుసార్లు ఇంటికి తీసుకు వచ్చింది. పిల్లవాడు మంచిగనే ఉన్నడు. అమెరికా పిలగాడు తెల్లగా ఉంటాడు. ఇండియన్ పిలగాన్ని వీలైతే తెలుగువాన్ని, ఇంకా వీలైతే సొంత కులంవాడిని చూసి ప్రేమించి పెళ్లి చేసుకో అంటారు తల్లిదండ్రి'. మధ్యలో నానమ్మ నలిగిపోతున్నది.

"నానమ్మా! మేం ఇప్పుడే పెళ్లి చేసుకోం. జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకున్నాను. అతడు కూడా ఒక లక్ష్యం పెట్టుకున్నాడు. మేమిద్దరం మా లక్ష్యాలను సాధించేదాక పెళ్లి వద్దని నిర్ణయించుకున్నాం." అంటుంది స్వప్న.

"నానమ్మా! రిచర్డ్ చాలా మంచివాడు. ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగం చేస్తూనే అమెరికా సమాజాన్ని మార్చాలని లక్ష్యం పెట్టుకున్నాడు. అమెరికాలో నేరాలు తగ్గాలంటే ప్రభుత్వం, సమాజం చర్యలు తీసుకోవాలి. వారి దృష్టి మారాలి. బ్రిటన్‌లోలాగ యుఎస్ఎలో ఉన్నత విద్య, ఉచితవైద్యం అన్ని స్థాయిల్లో ప్రభుత్వ ఖర్చుతో అందించాలి.

ప్రస్తుతం పన్నెండో తరగతిదాక ఉచిత విద్య అందిస్తున్నారు. అది చాలదు. ఆతర్వాత ఆరేళ్ల చదువుకు కూడా హాస్టల్, కాలేజి, యూనివర్శిటీ ఫీజులు ప్రభుత్వమే భరించాలి. అందుకు గ్రాంటులు, సబ్సిడీలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లు ప్రభుత్వం అందించాలి. అలా ఇరవైరెండేళ్ల వయస్సుదాక ఉచిత విద్య, ఉచిత హాస్టల్ వసతి అందించాలని రిచర్డ్ జీవిత లక్ష్యం. తద్వారా నేరాలు చాలా తగ్గిపోతాయని అతని నమ్మకం.

ఇప్పుడు పన్నెండో తరగతి అయిపోయాక సొంతంగా సంపాదించు కుంటూ సొంతంగా ఉంటూ చదువుకునే క్రమంలో క్రమశిక్షణ లోపించి టీనేజ్‌లో రకరకాల స్నేహాలు, స్త్రీ పురుష సంబంధాలు ఏర్పడి ఎదగాల్సిన జీవితాలు ఎదగకుండా పోతున్నాయి. నేరాలకు ఈ విద్యావిధానంలోని లోపం ప్రధాన కారణం. ఆధునిక ఆయుధాలు, పౌరులకు యధేచ్ఛగా అందే ప్రస్తుత పరిస్థితిని కంట్రోల్ చేయాలి.

రిచర్డ్ లక్ష్యాల్లో నేనుకూడా పాలుపంచు కుంటాను. అతనితో కలిసి పనిచేస్తున్నాను. అంతేగాని ఇప్పుడే ఇద్దరం పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదు అంటుంది స్వప్న. ఆమెను మార్చడం ఎవరితరం...? ఆమెను ఒప్పించాలని కొడుకు కోడలు తనను రోజూ నసపెడుతున్నారు. ఇద్దరి నడుమ తాను నలిగిపోతున్నది.

...ఇదంత బాధెందుకు? ఇండియాకు పోతనంటె అక్కడెవలున్నరు అందరం ఈడనే ఉంటిమి. ఈ వయసుల ఒక్కదానివి కూలిపోయే పాతింటికాడ అందుకుంట తింటవా? అని అనిరి.

... వానలకు ఓ రాత్రి ఇల్లు గూలితె ఎట్ల? ఇంతమందిమి ఉండి నువ్వు గక్కడ దిక్కులేని సావు సస్తవా? అని కొడుకు కోడలు కోపానికస్తుండ్రు. అందరం ఇక్కడే ఉన్నాం. ఇండియా మాట మర్చిపో. నువ్వు చనిపోయినా అన్ని కర్మలు అమెరికాలోనే! అన్నారు కొడుకు, కోడలు. నానమ్మకు ఏం చేయాల్నో తోస్తలేదు. ఇదో మనాది ఐపాయె అనుకుంది నానమ్మ భూదేవి.

ఒకసారి మాల్స్‌కు పోతే ఎంతో సంతోషమేసింది. పదమూడు తీర్ల ఉల్లిగడ్డలు చూసి ఆశ్చర్యపోయింది. ఎనిమిది తీర్ల క్యాబేజీ రంగురంగుల క్యాబేజీలు... బీరకాయలు, పచ్చిమిరపకాయలు ఎన్నితీర్లో... ఎన్నెన్నో దేశాలనుండి అమెరికాకు వస్తాయట... ఒక్కొక్క మాల్స్ వాడకట్టంత ఉంటది. నడవలేక కాల్లు నొస్తయి. అందులోనే తోవతప్పి ఒకరికొకరు దొరుకుడు కష్టం... కొత్తిమీర కాన్నుంచి ఫ్రిజ్‌లు, కంప్యూటర్‌లు, బట్టలు, టైర్లు, కండ్ల అద్దాలు, టీవీలు, అన్ని ఒకటికాడ పెట్టుడు విచిత్రం అన్పించింది... తనకు మెక్‌డొనాల్డ్ హోటల్లో బర్గర్లు, ఫ్రెంచ్ ఫ్రైస్‌లు ఎంతో ఇష్టం.

రైల్లో మిచిగాన్ సరస్సు ఒడ్డుకు తీసుకుపోయి ఏవేవో చూపించిన్రు... సరస్సు ఒడ్డుపొంట ఎటు చూసినా నున్నటి రోడ్డు... ఆ రోడ్డుపొంట వందలాది పెద్ద పెద్ద బిల్డింగ్‌లు... మిచిగాన్ సరస్సు మంచినీళ్ల సరస్సు. నాలుగు రాష్ట్రాలకు మధ్యన ఉందట. నాలుగు రాష్ట్రాలకు అవే మంచినీళ్లట. సరస్సులో బోటులో తిరుగుతుంటే ఎంత ఆనందమో...

నేపర్‌విల్లి, ఆరోరా చికాగోకు హైదరాబాద్‌లో వనస్థలిపురం, బిహెచ్ఇఎల్‌లా అంటుకొనే ఉంటయి. నేపర్‌విల్లి రైల్వే ప్లాజా అపార్ట్‌మెంట్ లలో అందరు ఇండియావాల్లే కిరాయికుంటరు. ఆరోరాలో తిరుపతి వెంకటేశ్వర స్వామి గుడి ఎంతో మంచిగ కట్టిండ్రు. మాట, మర్యాద టిఫిన్‌లు, భోజనాలు అక్కడ ఎంత చక్కగ ఏర్పాటు చేసిండ్రో... లెమన్ టెంపుల్‌లో అన్ని దేవుళ్లను ఒకటికాడ ఏర్పాటు చేసిండ్రు. స్వామి వివేకానందుని విగ్రహం, గుడి ప్రాంగణంలో ఎంతో అందంగా కన్పిస్తది. అక్కడ పార్కుచేసిన వెయ్యికార్లలో ఎక్కువ కార్లు జపాన్ కంపెనీలవే. ఈ కార్లను చూస్తే అమెరికావాళు మన అమెరికా కార్లు కొంటలేరని ఇండియావాళ్లమీద కోపం తెచ్చుకుంటరు అని మనవడు భరత్ చెప్పిండు. ఏ పండుగ ఏరోజు వచ్చినా శనివారం, ఆదివారంకు వాయిదా వేసి ఆ సెలవు రోజుల్లోనే జరుపుకుంటరు.

నేపర్‌విల్లి లైబ్రరీ ఎంత పెద్దగా, ఎంత శుభ్రంగా ఉందో... చిన్నపిల్లల కాడ్నుంచి, ముసలోల్లదాక అందరూ లైబ్రరీకి వస్తరు. ఏనెల విడుదలైన కొత్త పుస్తకాలు ఆనెలలోనే లైబ్రరీకి వస్తయట. కొనుక్కొనటానికి కూడా కొన్ని పెడతరట. సినిమాలు, డివిడిలు, పిల్లల సీడీలు కూడా లైబ్రరీలో ఇంటికి ఇస్తుంటరు. ఐదారేండ్ల పిల్లలు కూడా బొమ్మలు పుస్తకాలు చూస్తుంటే చూడముచ్చటేస్తది. నేపర్‌విల్లిలో రోడ్డు పక్కకు ఎక్కడ చూసినా పచ్చని గడ్డి... ప్రతి కమ్యూన్‌కు ఆటస్థలం, పిల్లలతోపాటు, తల్లులు ఆడుకుంటారు. తమ అపార్ట్‌మెంట్ ఏరియాలో అందరూ ఆత్మీయంగా పలకరిస్తారు. ఎక్కడ చూసినా కార్లు మక్కంకులు ఆరబోసినట్లు కనపడతయి. ఇక్కడ మనిషికొక కారు లేకపోతే ఒక్కరోజు కూడా నడవదీ. ఎక్కడికిపోయినా కారులోనే పోవుడు. ఒకసారి త్రీడీ ఐమ్యాక్స్‌కు పోయినం. ఒక్కొక్క పాము మీద పడ్డట్టే న్పించింది.

కోడలు, మనువరాలు చెప్పినకొద్దీ విని ఇంగ్లీషులో కొన్ని పదాలు నేర్చుకున్నది. హోటల్‌లో చెంచాలతో తినుడు నేర్చుకున్నది. చెప్పులకు బదులు బూట్లు వేసుకొనుడు కూడా అలవాటు చేసుకుంది. రగ్గులు, స్వెట్టర్లు ఎట్ల వాడాలనో తెలుసుకున్నది...

...ఇట్ల అంత మంచిగనే అన్పిచ్చింది. ఇగ ఇంట్ల కూసుండుడు మొదలైన్నుంచి యాస్త వస్తంది. తిరిగే కాలు, చెప్పే నోరు ఉత్తగ ఉండదన్నట్టు ఇట్ల కూసుండుడు ఎట్లనో అనిపిస్తంది. అన్నీ ఉండంగ కూడ ఎందుకు బతుకుడు అన్పిస్తంది. అదే ఇండియాల అయితె పొద్దుందాక ఎట్లనో పొద్దు గడిచేది. పెండ్లి సంబంధాలు చూడు అంటూ ఎందరో వచ్చి అడిగేవారు. ముచ్చట్లు పెట్టేవారు. ఇసొంటి ఆలోచనలే రాకపోవు. ఇవన్నీ ఎవలకు చెప్పుకునుడు? మనవడు ఇనడు. కొడుకు కోడలు ఆయింత ఇనరు. ఒక్క మనవరాలు స్వప్న చెప్పు నానమ్మా అనుకుంట కూసుంటది. నాతోటి మాట్లాడుకుంట ఏదో టేపు రికార్డుల రికార్డు చేస్తంటది. ఏదో రాస్తుంటది. ఇంకా చెప్పు అంటది. ఆల్లేమో గవన్నీ గిప్పుడెందుకు అంటరు.

మనవరాలు స్వప్న ఆల్లమీదికి మర్లవడ్డది. "మీరు ఇండియా అంటారు తెలంగాణ అంటారు. నేను అమెరికన్‌ని. ఇండియా అంటూ మీరెందుకు అంత కలువరిస్తారో అర్థంకాదు. అంత కలవరించేవాళ్లు ఇండియాలో ఉండిపోక యుఎస్‌కు ఎందుకొచ్చారు? ఇండియన్ కల్చర్ అని అనడంలో ఏమైనా అర్థముందా? అమెరికాలో ఉంటూ అమెరికన్‌లాగ బతకాలి. పోనీ ఇండియా కల్చరేమైనా గౌరవిస్తున్నారా... అంటే నానమ్మ ఏది చెప్పినా వద్దంటారు. ఇకమీరు ఇండియాను, ఇండియన్ కల్చర్‌ను, ఇండియాలోని జీవితాలను ఏం గౌరవిస్తున్నట్లు? నానమ్మ చెప్పేదే నిజంగా ఇండియన్ కల్చర్... తెలంగాణ కల్చర్... ఇండియన్ హిస్టరీ..." అని స్వప్న వాదిస్తుంది.

"నీకు ఇపుడు ఇరవైనాలుగేండ్లు. ఉద్యోగం చేస్తున్నావు. నీ పెళ్లాయ్యాక, భరత్ పెళ్లి చేసుకుంటానంటున్నడు. నువ్వేమో నా పెళ్లి నా యిష్టం అని అంటున్నావు". అని అడుగుతుంది. నానమ్మ.

ఈమధ్యన భూదేవికి గ్రీన్ కార్డ్ వచ్చేసింది. గ్రీన్‌కార్డ్ ఉంటే ఎంత కాలమైనా అమెరికాలో ఉండవచ్చని స్వప్న, కొడుకు, కోడలు అందరూ సంతోషించారు. తాను సంతోషించాలో, బాధపడాలో తేల్చుకోలేకపోయింది భూదేవి.

మనవరాలు స్వప్న డ్యూటికి బైలుదేరిపోయింది. మనవడు ఈ నడుమ కొత్త ఉద్యోగం కెక్కిండు. ఇప్పుడు మనవడు కాలిఫోర్నియాల ఉంటాండు. కొద్దిరోజులు ఇక్కన్నే ఉండున్రి, నేను సెలవులకు వస్త అంటడు.

"అదంత కాదు గని, నానమ్మా! ఇండియా గురించి నీకు యాదికున్నవి అన్ని చెప్పు, నేను టీవీ సీరియల్ తీస్త. ఇక్కడ ఒక అసోసియేషన్ పెట్టినం. కష్టపడి పైకివచ్చిన వారి జీవితాలను రికార్డుచేసి భవిష్యత్ తరాలవారికి తెలియజేయాలనేది ఈ అసోసియేషన్ లక్ష్యం. మనిషికిన్ని డాలర్లు వేసుకుని మన చరిత్రను మనం డాక్యుమెంట్ చేయాలని అనుకుంటున్నం. అందుకని వెనకట మీరు ఎట్ల బతికిన్రో ఎట్ల పెరిగిన్రో చెప్పు" అని అంటది స్వప్న.

శ శ శ

నానమ్మ గతాన్ని తలుచుకుంటుంది. మనవరాలు తెలుసుకుంటుంది. కానీ మనవడు, కొడుకు కోడలు ఆ గతాన్ని వదిలివేయాలనుకుంటారు. మరిచిపోవాలంటారు. ఎవరివాదన వారిది. రెండూ సత్యమే అనిపిస్తాయి. మనవడి వాదన మనవడిది. కాలిఫోర్నియా నుంచి చికాగో వచ్చిన మనవడు భరత్ ఆదివారం టిఫిన్ చేస్తూ తనను తాను సమర్థించుకున్నాడు.

"నానమ్మా! మనం రెండుమూడు తరాలు కష్టపడి పైకి వచ్చాము. ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాము. ఎన్నో అవమానాలు, అపజయాలు ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు ఎదిగాము...

...మన లక్ష్యం, ఉన్నత శిఖరాలకు ఎదగడం. జీవితాన్ని గెలుచు కోవడం. జీవితాన్ని గెలుచుకోవడం లక్ష్యమైనప్పుడు అది సాధించిన విజయమే వర్తమానం. అదే ముఖ్యం. గతమంతా తవ్వి తిరిగి ఆ అవమానాలు, వైఫల్యాలు, చిన్నచూపులను గుర్తు చేసుకోవాలా? తద్వారా తోటి సమాజం వీళ్లు కిందిస్థాయి నుండి పైకి వచ్చినవాళ్ళు అని రకరకాలుగా సామాజిక వర్గాల రీత్యా, సంస్కృతి రీత్యా చిన్నచూపు చూస్తారు. ఇప్పటికే ఈ అవమానాలు భరించలేక పోతున్నాం..." స్వప్నవైపు తిరిగి మళ్ళీ కొనసాగించాడు మనవడు భరత్.

"స్వప్నా! సామూహిక అత్యాచారానికి గురైన మహిళకు ఆ విషయాన్ని నిరంతరం గుర్తు చేస్తే ఎలా ఉంటుంది?. అప్పుడెప్పుడో నిన్ను వాడెవడో బలవంతంగా కౌగిలించుకొని ముద్దుపెట్టుకున్న విషయం నిరంతరం గుర్తు చేస్తే నీకెలా ఉంటుంది?. చిరాకుగా ఉండదా? అలాగే అభివృద్ధిని

అందుకున్నాక వెనుకటి జీవితాలను గుర్తు చేయడం చిరాకుగా ఉంటుంది. అవమానకరంగా ఉంటుంది". అన్నాడు భరత్.

స్వప్న వెనక్కి తగ్గలేదు. "అన్నయ్యా! నువ్వన్నదాన్లో పాయింట్ ఉంది. అయితే మన గతాలను అనుసరించి వర్తమానంలో చిన్నచూపు చూసే సంస్కృతి విలువల వల్ల గతాన్ని గుర్తు చేయడం అవసరం లేదని భావిస్తారు. కనుక ఆ విలువలను మార్చాలి.

ఇక్కడ యుఎస్‌లో నలుగురితో కలిసి తిరిగినా, ఆడవాళ్లు మళ్ళీ హాయిగా పెళ్లి పిల్లలతో జీవితం గడిపే అవకాశం ఉంది. భర్తలు భార్యల గత జీవితం తెలిసినా గౌరవిస్తారు. ఇష్టం లేకపోతే విడిపోతారు.

అందువల్ల మారాల్సింది గతంపట్ల కొందరు చూసే చూపు. కష్టపడి పైకి రావడమే అమెరికాలో గొప్ప ఆదర్శం. ఇండియాలో కూర్చొని తినడం తల్లిదండ్రులు సంపాదించింది ఉండడం గొప్ప అనుకుంటారు. ఇక్కడ అది గొప్ప కాదు. ఇలా విలువలు మారాలి. అంతేగాని గతాన్ని నిరాకరించడం కాదు. గతాన్ని నిరాకరించడమంటే ఘనంగా మన జీవితాన్ని వంచనం అవమానించుకోవడం. వాళ్ళు అవమానిస్తుంటే మనం కూడా దాన్ని అంగీకరించాలా?" స్వప్న తన వాదనను సమర్థించుకుంది.

> మన లక్ష్యం, ఉన్నత శిఖరాలకు ఎదగడం. జీవితాన్ని గెలుచు కోవడం. జీవితాన్ని గెలుచుకోవడం లక్ష్యమైనప్పుడు అది సాధించిన విజయమే వర్తమానం. అదే ముఖ్యం. గతమంతా తవ్వి తిరిగి ఆ అవమానాలు, వైఫల్యాలు, చిన్నచూపులను గుర్తు చేసుకోవాలా?

నానమ్మ మనవరాలు ఒకవైపు. తల్లిదండ్రులు, మనవడు ఒకవైపు.

"నేను మన గతాన్ని తప్పకుండా రికార్డు చేస్తాను. ఆ స్వేచ్ఛ నాకుంది". సీరియస్‌గా అంది స్వప్న.

"స్వప్నా! గడిచిన కష్టాలు జ్ఞాపకం చేసుకుంటే బాగానే ఉంటుంది. ఆనందంగా కూడా ఉంటుంది. కానీ అవే అనుభవాలు ఎదురైతే భరించలేం. అమ్మానాన్నలకు అవి గుర్తు చేసుకోవడం ఇష్టంలేదు." అన్నాడు భరత్.

"కరెక్టుగ చెప్పినవురా!" అంటు మెచ్చుకున్నారు కొడుకు, కోడలు.

"నువ్వన్నది నిజమేగాని గతాన్ని రికార్డు చేయడం కూడా అవసరం" అంటూ తాను అంతదాకా రికార్డు చేసిన కథను సంక్షిప్తంగా వివరించింది స్వప్న. తమ పేదరికం గురించి, కష్టాలు, కొట్లాటలు గురించి విని కోడలు సుశీల కొడుకు ప్రభాకర్ ఆశ్చర్యపోయారు.

"ఇవన్నీ ఎందుకు చెప్పినవే అమ్మా" అని కొడుకు ప్రభాకర్ ప్రశ్నించాడు.

"ఇవన్నీ నేనెక్కడ చెప్పిన? నాకేం ఎరుక?" అంది నానమ్మ భూదేవి.

ముగ్గురు స్వప్నకేసి ప్రశ్నార్థకంగా చూశారు. స్వప్న నవ్వింది.

"ఇంటర్‌నెట్ లేదా నానమ్మా! కంప్యూటర్ టెక్నాలజీ వచ్చిన తర్వాత, కరెంట్ వచ్చిన తర్వాత ప్రపంచమెంత మారిందో అంత మారింది. ఇంటర్‌నెట్‌లో నువ్వు చెప్పినవాళ్లతో మాట్లాడి అనేక విషయాలు రికార్డు చేసిన" అంది స్వప్న.

కొడుకు, కోడలు, మనవడు, వీసుక్కున్నారు. స్వప్నను హెచ్చరించారు. వాళ్ల కోపాన్ని స్వప్న లైట్‌గా తీసుకుంది స్వప్న.

"బెదిరించి నోరు మూయడానికి ఇది ఇండియా కాదు. అమెరికా!" అంది స్వప్న. "మీరిట్లా బెదిరిస్తే నా పెళ్లికి మిమ్మల్ని పిలువను. నానమ్మకు ఒక్కదానికే ఇన్విటేషన్ ఇస్తాను". నవ్వుతూనే హెచ్చరించింది స్వప్న. వాళ్ళకు మరింత కోపం వచ్చింది. అయినా ఏమీ అనలేక పోయారు.

"అమ్మానాన్నలు లేకుండా పెళ్లేందే?" ఆశ్చర్యపోయింది భూదేవి.

"నానమ్మా! నా పెళ్లి నా యిష్టం. ఇండియాలోలాగ ఇక్కడ తల్లిదండ్రులు పెళ్లి చేయరు. ఎవరికివారే పెళ్లి చేసుకుంటరు. తల్లిదండ్రులను పిలిస్తే పిలుస్తారు. లేకపోతే లేదు... నేను అమెరికన్‌నైనా చేసుకుంటా, మెక్సికన్‌నైనా చేసుకుంటా, కెనడియన్‌నైనా చేసుకుంటా, కొరియన్‌నైనా చేసుకుంటాను. అంతేగాని ఇండియన్‌ని మాత్రం చేసుకోను. ఇండియన్స్‌తో ఈ నస భరించ

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1142 వ రోజు 'డబ్బు' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'డబ్బు' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...

-సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సవ బాహం
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు, 9441046839

## మానవతాభరణం

రూపాయి నాణెం
భూగోళం మీద నిలబడి
తనను తయారుచేసిన
మనిషితో తలబడి
పాపపుణ్యాలకు హేతువౌతుంది
లోకులను తనవెంటే తిప్పుకుంటుంది.
సిత్రమే
శివుడు తప్ప
దేవతలంతా ధనానికి అభిమానులే
కరెన్సీ కాగితమైనా
కాలాన్ని తనవైపే
సెక్కుగా లాక్కుంటుంది
లా వొక్కింతయా
రూపీ మీటతోనే
వకాల్తా పుచ్చుకుంటుంది గిరీశమై.
చెమటచుక్క మాత్రమే
కాసును తలపాగాలో
గర్వంగా చుట్టుకుని
సూర్య చంద్రులై
పగలూ రాత్రీ సంచారం
గనిలో వనిలో
ప్రగతిపథంలో జైత్రయాత్ర.
గమ్మత్తుగా
నేడు మాటలు మార్చేస్తూ
అబద్దాల చిట్టాలో
నిత్యం మునకలేస్తూ
నమ్మించి మోసం చేసే
నీచ నికృష్టులే
పరులను ఆగంచేస్తూ
వారి చీమునెత్తుర్లో
మునకలు
మోసాల బతుకంతా
సరకంలో నడకే
కోట్లకు పడగలెత్తినా
కునుకు రాని చిరాకే
చావునోట్లో తలపెట్టి
యమపురికి కానుకే
ఎన్నో మిద్దెలున్నా
మురుగులో మునకే.
కాసు త్రాసు
ధర్మధూపమైతేనే
జనత ఘనతను
సొంతం చేసుకునేది
మంచిని మాలగా
ధరించి బతికేది
రాజ్యలక్ష్మి
మానవతాభరణం ధరించేది.

- ఏడెల్లి రాములు

## కాంక్ష

నువ్వు సృష్టించిన కాసుకి
బానిసవయ్యావు
నీ జ్ఞానం ఎక్కడ
సిగ్గెగ్గుల మధ్య.
చెలగాటమా
బానిసా
జవాబు ఏమిటి
ధైర్యం లేని పిరికి హృదయమా
నీ చేతకి
నీవు సిగ్గుపడక తప్పదు.
హద్దులు నిర్మించుకో
ఆనందాలు పంచుకో
అవధులు దాటక
తగు రీతిలో మసులుకో.
అంతా సంతోషమే కదా
సర్వానికి మూలం రూక
చాకచక్యపు పనులు ఈదేరు
వల్లమాలిన కార్యాల కాకతీరు.
దురుపయోగాలు చెల్లవు
చెల్లిన వాతలు, కోతలు నీకే
జాగ్రత్తా భయం నాస్తిః
స్థిర బుద్ధీ దైవచింతనం.
మనసు గట్టిగా నిలబడితే
ఏ కార్యమైనా అద్భుతం
అందుకే అంధుకో అదృష్టం
ఆదుకో కష్ట నిష్ఠూరాలు.
ఆలంబనగా ఉపయోగించు
యోగాలే నిన్ను ఉవ్వెత్తున
కౌగిలించుకొంటాయి!!.

- కె.కె.తాయారు

## అర్థం కాని అర్థం

డబ్బు...
ధనం...
విత్తం...
పదీ, వంద, వేయి,
లక్ష, కోటి..
అన్నీ రెండక్షరాల పదాలే
ఆశ, స్వార్థం, మోసం,
దగాలతో
పెనవేసుకునేవే
కడుపు కింత ఆహారం
తలదాచుకోను స్థావరం
ఈరెండూ చాలు ఏప్రాణికైనా.
రోగాలూ రొచ్చులున్నా
కడుపునిండా తినలేని జబ్బులున్నా
కంటినిండా నిద్రకరువైనా
ఏ క్షణం చివరిదవుతుందో
ఏ నిముషం శుభం కార్తో తెలియని
మనిషికే ఇంకేదోకావాలనీ
ఇంకెంతో సంపాదించాలనీ
చంచలమైనదనీ
ఎప్పుడు ఎగిరిపోతుందోననీ
ఓడలు బళ్ళుగా మారడం ఎరిగీ
ఉన్నదాన్ని కూడా అనుభవించక
బతికినంత కాలం
దాని వెనుకే పరుగు.
ఎన్ని ఉన్నా
ఎంత సంపాదించినా
కోతి ముందు పండ్లమాదిరే.
ఏపండునూ పూర్తిగా తినదు
ఏపండునూ కొరుకకుండా ఉండదు
ఆశ ఎక్కుప
అనుభవించేది తక్కువ
ఒకసారి వెంటపడితే
కనుమూసేవరకూ
వెనక్కి చూడకుండా
పరుగు పెట్టించేది
హద్దూ అదుపు లేనిది
అడ్డుగోడలు సృష్టించేది
నీ తదుపరి తరంతో జేజేలు కొట్టించేది
ఆ తదుపరి వారితో
నీ కథలు వినిపించేది
ఇంకో తరానికి నీ చిత్రం గుర్తుంచేది
ఇంకొంచెం ముందుకెళ్తే
నీపేరేంటో మర్చిపోయేది.
వీటి కోసమే నీ తాపత్రయం
నిన్ను గుర్తెరుగనివారికే నీ కష్టార్జితం
డబ్బు అవసరమే
శ్వాసగా మారనంతవరకూ
సంపాదించాలి
సమాజం దూరం కానంత వరకూ
ఖజానా నింపాలి
ఇంకొకరి కన్నీటికి కారణం
కానంతవరకూ
డబ్బు
ధనం
విత్తం
కొలమానం లేనిదీ
ఏం కోల్పోతున్నామో
అర్థం కానీయనిదీ.

-గుర్రాల వేంకటేశ్వర్లు

## డబ్బు- జబ్బు

కాసులు
వీటి మీదే ధ్యాసలు
సంపాదన ఆశలు
బహు గారడీలు
ఎన్నో డీళ్లు
లెక్కకు రాని పాపాలు
విలువలన్నీ మటుమాయాలు
కాగితాల కరెన్సీలు
లెక్కలను బట్టి గౌరవాలు
పైసలు ఉంటేనే
బతుకుల గతులు
డబ్బుల గబ్బులతో
మానవ జీవన మార్గాలు
అయోమయాలు.

-జె.నరసింహారావు

## బుద్ధి చెదలు

మనుషులయినా
మనీ అయినా
చలామణిలో ఉంటేనే శోభాయమానం
చలనములోనే జగతి చైతన్యశీలం
నలుగురిలో చర్వత చరణం అయ్యేది
నూరయ్యే దాక నీవంతు
తదుపరి నావంతంటూ
మలి సంపాదనలో
వేన్నీళ్ళకు చన్నీళ్ళలా
తాను కూడ
తోడూ నీడై గొడుగు పడుతుంది
ఇచ్చి పుచ్చుకోవడాల ఇలవర్షతో
నడకలు నేర్చి
మనిషి ఇగురంగా
రంగుకాగితాలతో
రాగాలు పలికించి
విలువల వలువలు తొడిగాడు.
ఇంతింతై వటుడింతై లాగా
ఇల్లంతా
విశ్వమంతా ఆక్రమించి
మనిషి బుద్ధిని ఏలే స్థాయికొచ్చి
మందబుద్ధినీ చేసి ఆడిస్తున్నది.
ఆత్మీయతల చట్రంలోకి
అడుగులేసి
మల్లె పరిమళాలను
విచ్చిన్నం చేసి
గ్రీష్మ తాపాలను
వెదజల్లుతూ
పంతలు చూస్తున్నది.
అలా అని
అక్కసుతో మూలన పెట్టామా
అంతే సంగతి
మూల్గుతుందో
ముక్కుతుందో
మాడి మసై పోతుందో
మనకెందుకు కొరగానిధై పోతుందో
మూలకు ఉంటే నిల్వలు పెరిగిపోయి
చలామణిలోకొస్తే విరిగేది కాదు
పరులపై ఈర్ష్య అసూయలతో
పైకాన్ని దాచి అటకెక్కించినా
స్వార్థానికి ఉపయోగపడని
సరంగే రేపది.
సద్ది మెతుకుల బువ్వ దొరకాలంటే
బుద్ధి చెదలుకు బూజు దులపాలి
సవ్యమైన ఆట మనం నేర్చుకుని
సమతుల్యతల సరాగాల పాట పాడాలి.

- నగునూరి రాజన్న

## సర్వస్వం

డబ్బుకు లోకం దాసోహం
డబ్బుంటేనే జనం జగాన
డబ్బుంటేనే మనిషికి విలువ
లేకుంటే జనాభా లెక్కల్లో లేనట్టే
వ్యక్తిత్వం లేకున్నా డబ్బుంటే అన్నీ
మాఫీ
డబ్బే సర్వస్వంకాదు
డబ్బే జీవితం కాదు
డబ్బే జీవిత సర్వస్వమని తలచేది
కొందరు
జీవితానికి అవసరమే
అవసరం మేర డబ్బుంటే
అదే ఆనందోబ్రహ్మ
డబ్బు సరిపడలేకుంటే
చతికలబడటమే
డబ్బున్నా లేకున్నా
ఎన్నెన్నో అనర్థాలు
నేటి మానవసంబంధాలన్నీ
ఆర్థిక సంబంధాలే
డబ్బుంటే
కొండమీది కోతినైనా కొని తేవచ్చు
ఎందుకూ కొరగాని వాడు సైతం
డబ్బుంటే గొప్పవాడే
ఎంతటి మేధావియైనా
డబ్బులేకుంటే గుర్తింపు ఎక్కడ
మహాలక్ష్మి కటాక్షమున్నవాడు ధన్యుడే
సరస్వతీ కటాక్షమున్నా
డబ్బులకు కటకటే!.

- లక్ష్మారెడ్డి పసుల

## డబ్బుకు లోకం దాసోహమా?

మనీ' రెండక్షరాల పదమే
బిచ్చగాడు అర్థిగా అర్థించినా
లక్షాధికారి ఆశతో కోరుకున్నా
కోట్లకు పడగెత్తిన కోటీశ్వరుడైనా
అల వైకుంఠ పురంలోనూ
సగటు మనిషి ఇళ్ళలోనూ
పూరి పాకలోనూ...
క్షణక్షణం'..
'డబ్బు ..డబ్బు.. డబ్బు..'
'మనీ.. మనీ.. మనీ..'
'అంతం కాదిది
ఆరంభం' మాత్రమేలా
సదా...
'ధనలక్ష్మీ ఐ లవ్ యూ'లాంటి
'నువ్వే నువ్వే'లాంటి 'అనుబంధం'మరి
'జీవిత చక్రం'లోని
'ఆఖరి పోరాటం'లో
'మాయాలోకం' వైపు 'పరుగు' తీస్తుందా
తోడూ-నీడ'గా రాదేం
'పాపం పసివాడు'
ఆ 'నగ్నసత్యం' తెలుసుకోలేక
ఆ..తెలుసున్నా సరే...
అర్థంపర్థం లేని ఆరాటంతో
వెలకట్టలేనివి ఎన్నో
వ్యర్థం చేసుకుంటున్న వెర్రిలో
వృథాప్రయాసగా చేసే
ధన సముపార్జన గానీ
ధనాన్ని వ్యర్థం చేయడమెలా?
ఏమో!
ప్రశ్నకి... ప్రశ్నే జవాబు
ప్రశ్నగానే మిగిలిపోయే ప్రశ్న...
అందుకే మరి...
ఈ ప్రశ్నకు బదులేది?.

- ఉండవిల్లి సుజాతామూర్తి

## తె.పా.ప వారి ప్రశంసనీయమైన ప్రయత్నం..




ప్రతులకు:
తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్‌రోడ్, అబిడ్స్,
హైదరాబాద్-500 001.
సెల్: 90002 73224

నిజాము పరిపాలనలో తెలుగు భాషకు ఆదరణ కరువయ్యింది. కొడిగట్టుతోన్న దీపానికి చమురులా "ఆంధ్ర సారస్వత పరిషత్తు" 1943లో స్థాపించబడింది. తెలంగాణ ఆవిర్భావానంతరం తెలంగాణ సారస్వత పరిషత్తు'గా రూపాంతరం చెందిన ఈ పరిషత్తు తెలుగు భాష అభివృద్ధికి ఎన్నో, సమాజ ప్రయోజనకరమైన పనులను చేపట్టింది. పరీక్షల నిర్వహణ గ్రంథాలప్రచురణ, కళాశాలల నిర్వహణ, పరిణతవాణి లాంటి కార్యక్రమాలను ఎన్నింటినో నిర్వహిస్తున్నది. మాడపాటి, సురవరం, దేవులపల్లి, సినారెవంటి ప్రముఖులు ఈ పరిషత్ నిర్వహణ బాధ్యతలు చేపట్టి ఎన్నో ప్రయోజిత కార్యక్రమాలను నిర్వహించారు.

సమాజ వికాసానికి సాయపడే కార్యక్రమాల నిర్వహణలో బాల సాహిత్య ప్రచురణను కూడా, భాగం చేసికుని తెలంగాణ సారస్వత పరిష త్తు. బాలకథా సౌరభం, పిల్లల పాటల పరిమళం అను బాల సాహిత్య సంబంధిత పుస్తకాలను వెలువరించింది.

ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఇప్పుడు 'విజ్ఞానం-వికాసం' అన్న పుస్తకాన్ని శాంతా బయోటెక్ సంస్థ అధిపతి శ్రీ వర ప్రసాదరెడ్డిగారి ఆర్థిక సాయంతో పిల్లలకు అందిస్తోంది. ఈ పుస్తకానికి ప్రధాన సంపాదకులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డిగారు. సంపాదకులు డా॥ జె. చెన్నయ్యగారు డా॥ పత్తిపాక మోహన్ (నేషనల్ బుక్ ట్రస్టు) గరిపెల్లి అశోక్ (బాల సాహితీవేత్త) గారలు సహకారం అందించగా శ్రీమతి శాంతిప్రభగారు. సమాచారాన్ని సేకరించి పుస్తక రూపమిచ్చి బాలలకు అందిస్తున్నారు.

విజ్ఞానం, వినోదం, వికాసం ఒనగేరే ఈ సంకలనంలో 29 వ్యాసాలున్నాయి. మహనీయుల పరిచయం, రూపాయి అంటే.. పుస్తకం అటే, బాల బాలిక సాంప్రాయబద్ధమైన ఆటలు, గణిత చిహ్నాలు, మన తేజోమూర్తులు మహిళలలో స్ఫూర్తి ప్రదాతలు, మన సంస్కృతి, సంపద, జాతీయ అవార్డులు జీవశాస్త్రం అంటే.. టోల్‌ఫ్రీ సంబర్లు ఎందుకు? జాతీయ అంతర్జాతీయ దినోత్సవాలు, చారిత్రక కట్టడాలు తంతి, తపాలా నిన్నమొన్నటి చంద్రయాన్-3 సూర్యయాన్ లాంటి విషయాల నెన్నింటినో సులభశైలితో శాంతి ప్రభోదగారు అందిస్తున్నారు.

పిల్లలకు కథలంటే ఇష్టం. కనుక వివరించదల చుకున్న విషయాల్ని సాయిశ్రీ సాకేత్ తపస్య హృషిక్ సాత్విక్, సుహాస్ అను మనవలు, మనవరాళ్ళకు వాళ్ళ తాతయ్య, నాయనమ్మలు కథలుగా చెబుతున్నట్లుగా రూపొందించబడిందీ గ్రంథం. ఎన్నో అధ్యాయాలలో, మనవలు/ మనవరాళ్ళు స్వయం కృషితో వివరాలు సేకరించి చెబుతున్నట్లుగా కూడా ఉంటుంది. చిన్నపిల్లలను ఉద్దేశించి రూపొందించిన సంకలనం. కనుక ఎక్కువ 'లోతు'కు వెళ్ళకుండా, ఎన్నుకున్న విషయంపై సరళ సామాన్యతను దృష్టి యందుంచుకున్నందువల్ల ఈ పుస్తకం చదవటంవల్ల బాల బాలికలో మంచి 'పరిజ్ఞానం' అలవడుతుంది. బాల సాహిత్య నిపుణులు డా॥వి.ఆర్.శర్మ, డా॥ అమ్మిన శ్రీనివాసరాజు పైడిమర్రి గిరిజ, బైతి దుర్గయ్య, డా॥ ఉప్పలపర్మ లాంటి ప్రముఖుల వ్యాసాలను ఎంపిక చేయటం వల్ల సంకలనానికి మంచి విలువ స్థాయి చేకూరింది. సమాజానికి ఉపయోగపడే సంకలనం వెలువరించినందులకు తెలంగాణ సారస్వత పరిషత్తువారు ఎంతయో అభినందనీ యులు. తెలు గులో బాల సాహిత్యం అతి తక్కువగా ఉంది. ఆ లోటును పూరించటానికి చేసిన ప్రయత్నానికి పరిషత్తువారికి అభినందనలు.

ముందు, ముందు ఇలాంటి మంచి విజ్ఞాన దాయకమైన పుస్తకాలు మరిన్ని వస్తాయని ఆశిద్దాం.

- కూర చిదంబరం
సెల్: 8639338675

## సప్తపది

కవి/కవయిత్రి మిత్రులారా!
మీరూ సప్తపదులు రాయవచ్చు
అందుకోసం
సప్తపదులు వాట్సప్ గ్రూప్ లో
చేరేందుకు గ్రూప్ అడ్మిన్
శ్రీ జి.వి.నరసింహమూర్తి(శాంతమూర్తి)
97048 67867
నెంబర్ ను సంప్రదించండి

సప్తపది
సమన్వయకర్త : సుధామ
బివిత సర్వాల అవిష్కరణం-పాఠకుల బ్రతుకు మలుపుల వ్యాఖ్యానం
లఘు కవితా ప్రక్రియ
హితవరి విహారి,శాంతమూర్తి గార్ల నిర్వహణలో
వివిధ కవుల సప్తపదులు

చిందులు
కనువిందులు
చిన్నారుల ఆటలు పాటలు
అందరికీ వీనులవిందులు
-శాంతమూర్తి, హైదరాబాద్

యువత
భవిత
క్రమశిక్షణ నేర్చుకుంటే పెరుగును మీ ఘనత..
-డా జి భవానీ కృష్ణమూర్తి
సికింద్రాబాదు

తళ్లు
తుళ్లు
బాల్యంలో చెరువులో సేదదీరేవి వేసవి పగళ్లు
(తళ్లు = చెరువులో ఏర్పడే చిన్న అలలు)
-లలితావర్మ, హైదరాబాద్.

తగవు
నగవు
సర్దుబాటు గుణముంటే దాంపత్యంలో
బాంధవ్యాలు తెగవు
-తెన్నేటి శ్యామకృష్ణ, హైదరాబాదు

రాగాలు
సరాగాలు
ప్రేమికుల మనసులు -మధుర ప్రేమ పరాగాలు
-కళ్ళే వెంకటేశ్వర శాస్త్రి, బెంగళూర్

కసురు
విసురు
చేతికొచ్చిన పంటను ముంచెత్తుతున్న వాన
ముసురు
-కట్టెకోల చిన నరసయ్య, ఖమ్మం

తల్లి
చెల్లి
అనురాగ పరిమళాలు పంచే పవిత్రమైన మల్లి!
-జంజం కోదండ రామయ్య, జమ్మిపాళెం

జలము
బలము
తోడుంటే -విస్తారంగా పండును పంట
పొలము
-సుధాకర్ గుమ్మడి, మర్రిపూడి, బాపట్ల

భక్తి
ముక్తి
మనుజుని మనుగడకి నేడు కావాలోయ్ యుక్తి
-ఆచార్యులు జీ వి యస్, నూజివీడు

వాడి !
వేడి !!
తలపండిన నాయకులే ఒకోసారి
పట్టలేరు ప్రజలనాడి !!
-నేమాన సుభాష్ చంద్ర బోస్
విశాఖపట్నం.

మాఘం!
మేఘం!
తెలుగు పులి మల్లినాథసూరి
వ్యాఖ్యలు అమోఘం!!
-ఎన్ ఆర్ తపస్వి, చెన్నై

జయము
అపజయము
దైవ అధీనములుగా భావించి గ్రహించుట
నిశ్చయము
-కపర్ది మల్లాజోస్యుల, విశాఖ

విగ్రహం
అనుగ్రహం
దేవదేవుని ఆశీస్సులు పొందాలంటే కావాలి
నిగ్రహం
-మామిడాల శైలజ, వరంగల్

శక్తి
ముక్తి
భక్తితో నమ్మికొల్చిన సాధ్యమేను కష్టాలనుండి
విముక్తి
-కరకవలస భాస్కరరాజు, విశాఖపట్నం.

దీనం
దానం
దీపం ఉండగా చక్కబెట్టని కొంప హీనం.
-వి యస్ శాస్త్రి ఆకెళ్ల, విజయనగరం.

పోరు,
జోరు ,
ఎన్నికల సమయంలో నాయకుల వాగ్దానాల తీరు.
-వేము విజయ్ కుమార్
మనుబోలు, నెల్లూరు జిల్లా.

హరిజనులు
గిరిజనులు
ఎన్నికలప్పుడు నాయకులను ఓటుతో ఆదుకొను
పురజనులు
-కృష్ణ తేజ, హైదరాబాద్

గురువు
తరువు
సమాజాభివృద్ధికి, త్యాగానికి వారే బ్రతుకు
-తెరువు
-అందేకార్ అల్లాజీ
కల్వకుర్తి, నాగర్ కర్నూలు (జిల్లా )

కావాలి
రావాలి
చెడుదారులు పడ్తున్న యువతలో మార్పు తేవాలి.
-డాక్టర్. షహనాజ్ బతుల్ హైదరాబాద్

ఖగోళం
భూగోళం
సౌర కుటుంబంలోని భూగ్రహం కాలుష్యంతో
పడుతోంది గందరగోళం
-కామేశ్వరి వాడ్రేవు, రాజమహేంద్రవరం

కదనం
ఖేదనం
ఏ జాతికైనా తప్పదు నిస్సహాయుల
క్రూరహననం
-ఉమాకపర్ది, విశాఖపట్నం

ఖాద్యం
సేద్యం
పండించే రైతన్నకు పట్టెడన్నం దొరకని చోద్యం.
-పట్నాల ఈశ్వరరావు, విజయనగరం

యుద్ధం
సిద్ధం
జాగ్రత్త! ఎన్నికల పోరాటంలో ఏమరుపాటు
నిషిద్ధం!
-రావూరి నరేశ్, సఖినేటిపల్లి.

కన్నెలు
వన్నెలు
ఆలోచనల కలయికే కాపురానికి కావలసిన
చిన్నెలు
-అభిషేక్, హైదరాబాద్

వారసత్వం
బానిసత్వం
ఎన్నికలబరిలో ఓటుహక్కు వినియోగంలో
రాకూడదు అలసత్వం!
-గోపరాజు వెంకట సూర్యనారాయణ
హైదరాబాద్.

ధనము
ఇంధనము
వనరులను పొదుపుగా వాడితే జీవితమవుతుంది
నందనము.
-నాగరాజు.చుండూరి, లండన్

మెట్లు
జుట్లు
అధిగమించి దర్శిస్తే స్వామి తొలగిస్తాడు ఇక్కట్లు
-విన్నకోట ఫణీంద్ర, హైదరాబాద్

## అంతా అంతర్జాల మహిమ

అరునెల్ల పసివాడు కూడా....
చేతిలో సెల్ ఫోన్ పెడితే కానీ
ఉగ్గు తినడానికి నోరు తెరవడం లేదు....
చేతిలోంచి ఫోన్ లాక్కుంటే పొర్లుదండాలే....
ఆరున్నొక్కరాగమే.....
అంతా మాయాజాలమే....
అంతా అంతర్జాలమహిమే....
వాడికేం కావాలో వాడే మీట నొక్కేసి....
బోసి నవ్వులు నవ్వుతాడు....
స్వాతంత్ర్యం సంపాదించిన మహాత్మునిలా....
నిద్రపోవాలన్నా,స్నానం చెయ్యాలన్నా ॥అది॥
తప్పనిసరి....
ఆరుబయట ఆటల్లేవు.....
శారీరక శ్రమ లేదు....
గేమ్స్ ఐనా,సినిమాలైనా....
జోక్ లైనా, కార్టూన్ లైనా....
అంతా నేనే నంటూ.....
ఆడిస్తోంది అందరినీ....
పుస్తకాలతో కుస్తీ పోయింది....
బుర్ర అంతా శూన్యమైంది.....
ఏది కావాలన్నా గూగుల్ తల్లి
కనిస్తోంది ఫ్రీగా....
లేచినా,పడుకున్నా పక్కన
అదొక్కటీ ఉండాల్సిందే....
బానిసలమైపోయాం....
ఇది లేనినాడు బుర్ర గ్రంథశాల
కాలేదా....
అవధానాలు,సహస్రావధానాలు చేయలేదా.....
'అతి సర్వత్ర వర్జయేత్' ....అనుకుంటూ....
ఇకనైనా అవసరానికే వినియోగిస్తూ....
పుస్తకాన్ని పొదివి పట్టు.....
ఒక్కో అక్షరాన్ని బుర్రలో దాచి పెట్టు.....
దాచిన నెమలీక ఏ పుటలో ఉందో గుర్తు పట్టు....
కొద్దిసేపు అంతర్జాలాన్ని పక్కన పెట్టు.....
నీదే విజయం నీమీదొట్టు....

-చదువు స్వరూప,
హన్మకొండ

## చరవాణి చెరలో

అంతర్జాల మాయాజాలంలో చిక్కుకున్న
నేటి లోకం...
ఏరికోరి ముప్పును తెచ్చుకుంటున్న వైనం...
వయసుకు లేదే తారతమ్యం..
పదేపదే పట్టిపీడిస్తున్న చరవాణి దయ్యం..!
ధ్యాసంతా దానిమీదే ...
శ్వాస కూడా తీసుకోలేనంతగా ...
నిద్రలోనూ మనసు కలవరస్తుంది...
మెలుకువలోనూ అదే మైకంముంచెత్తుతుంది..!
ఆత్మీయతలను మరుస్తున్నారు ..
ఆప్యాయతలకు తిలోదకాలిస్తున్నారు..
యువతీయువకులు పెడదోవపడుతున్నారు...
కుటుంబాలు కుదేలవుతున్నాయి..!
చరిత్ర చదవక
చరిత్రహీనులుగా మిగిలిపోతున్నారు...
మహనీయుల జీవితచరిత్రలు తెలుసుకోక
తప్పటడుగులు వేస్తున్నారు..!
ఐనా కథలు చెప్పే తాతయ్యలు...
పేదరాశి పెద్దమ్మలు లేరిపుడు ఏ ఇంట్లోనూ..
జోలపాటలు పాడటానికి..
బయట ఆటలు ఆడించడానికి తీరికే లేదు అసలు
అమ్మా నాన్నలకు ..!
నిను మార్చేది.. విలువలను నేర్పేది..
వందలో ఒకడిగా నిలిపేది
గెలుపు రుచి చూపేది ఒక్క పుస్తకం మాత్రమే..!
యాప్ ల మోజు నుండి తప్పించడానికి...
నీ మెదడుకు పట్టిన బూజును వదిలించడానికి..
బాగా వంటపట్టిన వాటిని కక్కించడానికి...
నిన్ను అభివృద్ధిలో ఒక్కోమెట్టు
ఎక్కించడానికి...
పుస్తకపఠనం మంచి లేపనం ...
అదే నీకు పరమపదసోపానం..!

-రమేశ్ కలగటి, బొబ్బిలి

## నెట్టింట్లో కడతేరుతున్న కాలం

ఈగల్ని ఆకర్షించడానికే బెల్లం తీపిని
ఒళ్ళంతా అద్దుకుంటుంది....
మకరందాన్ని దాచిపెట్టి పువ్వు,
తుమ్మెదల్ని చుట్టూ తిప్పించుకుంటుంది,
అచ్చం అలాగే
యాప్ లను ఎరవేస్తూ ఆరంగుళాల గాజుతెర
లోకాన్ని అరచేతిలో ఆడిస్తోంది...
పగటి ఊహలన్నీ విశ్రమించాల్సిన వేళలో,
రెప్పల్లో కలలు విహరించాల్సిన సమయాన,
నిద్రని ఛిద్రం చేస్తూ కాలం
నెట్టింట్లో తైతక్కలాడుతోంది....
అసలు ముఖానికి ముసుగేసుకుని,
రోజంతా ముఖపుస్తకాన రసవత్తర నాటకం...
ఒక్క లైకు కోసం పాకులాడుతున్న మనిషిప్పుడు,
నెట్ వాకిట్లో ఫేస్బుక్ గుంజకు కట్టేసిన
అమాయకపు గొర్రెపిల్ల.....
సుదీర్ఘ రోదనలకు సమయమెక్కడుంది....?
ఇప్పుడు విషాదాలన్నీ
అరనిమిషపు స్టేటస్ గా మారి,
వాట్సాప్ లో కన్నీళ్లను నటిస్తున్న లోకం...!
నింగిలో చందమామను చూపి,
బుడ్డోడి నోట్లో బువ్వపెట్టే కాలమా ఇది...?
బుజ్జి పొట్ట నింపేందుకు కళ్ళల్లో కార్టూన్లను
కుక్కుతున్న కలికాలం....!!
ఆశ్లీలాన్ని అవలీలగా చూపుతోన్న అంతర్జాలం,
మనిషిని మార్జాలంగా మార్చి ఆడిస్తున్న మార్కెట్
మాయాజాలం...
ఒకప్పుడు అమ్మమ్మల కిటుకులతో
పాకశాస్త్ర ప్రవీణులం,
ఇప్పటి వంటలన్నీ యూట్యూబ్ పెంటలు...
ప్రయోగాల మాటు నోరంతా పెనుమంటలు...
జోమాటో రాకతో వంటగది విలాపం,
నిజానికి మనచేతికి అంటుకున్న బద్దకమే
స్విగ్గీని ప్రసవించింది...
సమూహాలను ఎప్పుడో విడిచేసాం,
ఏకాంతాలిప్పుడు వేలి చివరి క్లిక్ లలో
ఉరేసుకుంటున్న విషాదాలు...
సామాజిక మాధ్యమాలు,
మనసుల్ని చిదిమేసే విష అస్త్రాలు....
మనిషికి ఇప్పుడు కావాల్సింది పుస్తకం,
మనిషిని తిరిగి బతికించాల్సింది పుస్తకం,
మనిషిని గెలుపు గుమ్మాన నిలపాల్సింది పుస్తకం.
పేజీల్ని సుతారంగా తిప్పి చూడు,
అక్షరాల్ని ప్రేమతో నిమిరి చూడు,
పదాల్ని, వాక్యాల్ని, పేరాల్ని తనివితీరా
ఆస్వాదించి చూడు,
అప్పుడే
నిర్బంధాల్ని బద్దలు కొట్టగలవు,
సమాధుల్ని కూల్చగలవు,
తిరిగి కాసిన్ని ఊపిర్లను
పోగేసుకోగలవు...

- జాబేర్ పాషా,
మస్కట్




"కవి సాయంత్రం" అధ్యక్షులు
ముక్కెర సంపత్‌కుమార్ సోషల్ మీడియా
గ్రూపులో నిర్వహిస్తున్న
"చిత్ర కవిత"
పోటీలో ఈ నెల ఎంపికైన ఉత్తమ కవితలు
-సంపాదకులు

## పుస్తకమా నీవెక్కడ

ఒకనాటి పుస్తకం ఒక మంచి నేస్తం.
ఇంకా చెప్పాలంటే నేస్తం కంటే
ఎక్కువ మక్కువ కలిగేదిగా ఉండేది.
నవల రూపంలో, చందమామ కథ రూపంలో,
వార పత్రిక రూపంలో, వెన్నంటే ఉండేది.
ప్రస్తుత కాలంలో ఎంతో వెతికితే కానీ
కనిపించక కనుమరుగయ్యాయి.
వాటి స్థానే ఎన్నో రకాల
ఆప్స్ చరవాణిలో ప్రత్యక్షమయ్యాయి. కోరగానే
పాట వినిపిస్తుంది,
నాట్యం చూపిస్తుంది, దూరానా ఉన్న వారిని కూడా
దగ్గరగా చూపిస్తుంది కూడా.
ఇది వింత అనుకోవాలా,
లేదా పురాతన సంస్కృతికి అంతమనుకోవాలా.
ఏదేమైనా బాల్యంలో ఆడవలసిన ఆటలు,
చదవాల్సిన పుస్తకాలు, ప్రేమాప్యాయతలు
ఈ చరవాణి పుణ్యమా అని
కనుమరుగవుతున్నాయి.
కనీసం మనమైనా ఎవరికైనా ఇచ్చేటప్పుడు
ఒక మంచి పుస్తకాన్ని బహుమానంగా ఇస్తే
ఆ పుస్తకానికి ప్రాణం పోసిన
వారమవుతాము.

-రామ రహిత,
దేవరపల్లి (తూ.గో)

## పుస్తక వైద్యుడు

పుస్తకం... మంచి నేస్తం
పుస్తక పఠనం మంచి అలవాటు
పుస్తకం మనిషికి జ్ఞానము, ఆలోచన
వాటిద్వారా సంపదను ఇస్తుంది.
సమాజంలో విలువను పెంచుతుంది
మరి ఇప్పుడు పుస్తకాన్ని పక్కన పడేసేలా
యావత్తు ప్రపంచాన్ని తనలో నింపేసుకుని
మనుష్యులు తనకు దాసోహం చేసుకుని
పుస్తకాన్ని మర్చిపోయేలా చేసింది
ఈ చరవాణి....
ఈ చరవాణి మోజులో విలువైన కాలాన్ని
కంటి చూపును. పోగొట్టుకొని...
బుర్రలో ఆలోచనను తుడిపేసి...
అనవసరమైన విషయాలతో చెత్తబుట్టలా
మెదడును వికృతంగా చేసుకుంటున్నారు
లాజిక్ లేని మాజిక్
దురలవాట్లు మోసాలు ఘోరాలు ఈ చరవాణి
నుండి నేర్చుకుని చెత్తనంతా నింపుకున్న
మానవుడిని రక్షించేది
మరలా పుస్తకం ఒకటే
కడుపులో పేరుకుపోయిన మలినాన్ని తీసివేసినట్లు
పుస్తక వైద్యుడు రావాలి.. పుస్తక వైద్యశాల రావాలి
పుస్తక పఠనం వివేచన నిచ్చి
విద్యావంతుడిని చేసి... కొత్త ప్రపంచాన్ని
అందించేది పుస్తకం....
మాత్రమే....

-నలంద దాస్,
విజయవాడ

## కట్టి తిప్పుతున్న నెట్టిల్లు

పుస్తకం హస్త భూషణం ఒకప్పుడు
చరవాణి మస్తిష్క భూషణమిప్పుడు
చేతి చేతిలో ఇస్మార్ట్ ఫోన్ ఎల్లప్పుడూ
అద్దం కంటే ఎక్కువ ఫేస్ బుక్ వాడకం
మాటలను తలదన్ని వాట్సాప్ చాటింగ్
ఇంట్లో కంటే మించి ఇన్స్టాగ్రామ్ హోజరు
మనుషుల దూరం పెంచే టెలిగ్రామ్
సెటైర్ రైటప్పుల ట్విట్టర్
ఒక్క నొక్కులో విశ్వం చూపే గూగుల్
ఒక్క వాక్కులో సమస్తం చెప్పే చాట్ జిపిటి
సినిమాలకు యూట్యూబ్
సిరీస్ లకు ఓటీటీ
నట్టింట్లో నెట్టిల్లె నడిపిస్తుంటే
సాంకేతికత సక్రమార్గంలో సన్

## ఆహ్వానము

### అచ్చంగా ఐదు పుస్తకాల ఆవిష్కరణ సభ

శనివారం 27 ఏప్రిల్ 2024
వేదిక : స్పైసీహబ్ హోటల్, కొత్తపేట, హైదరాబాద్.

**మొదటి సెషన్**
ఉదయం 10.00 - 11.30 వరకు

" చిత్రకళా తపస్వి డా. కొండపల్లి శేషగిరిరావు కీ జీవన్ గాథా"
హిందీ అనువాద గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమం
స్వాగత వచనాలు
మాడిశెట్టి గోపాల్, కవి
సభాధ్యక్షులు
డాక్టర్ ఓలేటి పార్వతీశం
దూరదర్శన్ విశ్రాంత సంచాలకులు
ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త
ఆచార్య ఎన్.గోపి
కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత,పూర్వ ఉపకులపతి,తెలుగు విశ్వవిద్యాలయం
విశిష్ట అతిథి
నరేంద్రరాయ్
ప్రముఖ చిత్రకారులు
ఆత్మీయ అతిథి
వారాల ఆనంద్
కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కార గ్రహీత

గ్రంథ అనువాద రచయిత
డాక్టర్ మరింగంటి లక్ష్మణాచార్యులు
కవి, రచయిత, అనువాదకులు

మూల రచయిత
డాక్టర్ కొండపల్లి నీహారిణి
కవయిత్రి, రచయిత్రి, సాహిత్య విమర్శకురాలు

స్పందన కొండపల్లి వేణుగోపాల్ రావు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్
వందన సమర్పణ ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, కవి

**రెండవ సెషన్**
మధ్యాహ్నం 11.30 - 1.00 గంటల వరకు
డాక్టర్ కొండపల్లి నీహారిణి రచించిన
"అనివార్యం"
స్త్రీవాద సాహిత్య విమర్శ వ్యాస సంపుటి పుస్తక ఆవిష్కరణ
స్వాగత వచనాలు
కె ఎస్ అనంతాచార్యులు, కవి
సభాధ్యక్షులు
డాక్టర్ సూర్య ధనంజయ్
సీనియర్ ప్రొఫెసర్, తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం
ఆవిష్కర్త
డాక్టర్ ముదిగంటి సుజాత రెడ్డి
రచయిత్రి, తెలంగాణ సారస్వత పరిషత్ ఉపాధ్యక్షులు
ముఖ్య అతిథి
ఆచార్య కొలకలూరి ఇనాక్
పద్మశ్రీ అవార్డు గ్రహీత, పూర్వ ఉపకులపతి, ఎస్వీ యూనివర్సిటీ
విశిష్ట అతిథి
ఆచార్య మసన చెన్నప్ప
కవి, విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం
ఆత్మీయ అతిథులు
డాక్టర్ గండ్ర లక్ష్మణ రావు
కవి, రచయిత
జ్వలిత
కవయిత్రి, బహుళ అంతర్జాల పత్రిక సంపాదకులు
అన్నవరం దేవేందర్
కవి, రచయిత
వందన సమర్పణ
చెన్నోజ్వల పద్మశ్రీ, కవయిత్రి

మధ్యాహ్నం 1.00 - 1.30 భోజన విరామం

**మూడవ సెషన్**
మధ్యాహ్నం 1.30 - 3.00 గంటల వరకు
"కథా మయూఖం", " బాల కథా మయూఖం"
మయూఖ అంతర్జాల పత్రిక కథా సంకలనాల ఆవిష్కరణ
స్వాగత వచనాలు
మాడిశెట్టి గోపాల్, కవి
సభాధ్యక్షులు
నెల్లుట్ల రమాదేవి, కవయిత్రి, రచయిత్రి, కార్టూనిస్ట్
ఆవిష్కర్త
డాక్టర్ అమృతలత
రచయిత్రి, విజయ్ విద్యాసంస్థల అధినేత
ముఖ్య అతిథి
బైస దేవదాస్, నేటి నిజం పత్రికాధిపతి, సంపాదకులు
విశిష్ట అతిథి
డాక్టర్ సి. మృణాళిని
రచయిత్రి , తెలుగు విశ్వవిద్యాలయం సిలికానాంధ్ర ఆచార్యులు
గౌరవ అతిథులు
డాక్టర్ చిల్లర భవానీ దేవి
కవయిత్రి,రచయిత్రి
వేదాంత సూరి
'మొలక' పత్రిక సంపాదకులు
డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ
కవి, రచయిత, సినీ గేయ రచయిత
ఆత్మీయ అతిథి
డాక్టర్ రూప్ కుమార్ డబ్బీకార్
కవి, రచయిత, విమర్శకులు, పాలపిట్టపత్రిక సహ సంపాదకులు
స్పందన
డాక్టర్ కొండపల్లి నీహారిణి, ' మయూఖ","తరుణి " పత్రిక సంపాదకులు
వందన సమర్పణ నరేష్ చారి , కవి

**నాలుగవ సెషన్**
మధ్యాహ్నం 3.00 నుండి 4.30 వరకు
" మిగిలేవి గురుతులే"
ధూళిపాళ అరుణ రచించిన కథా సంపుటి ఆవిష్కరణ
స్వాగత వచనాలు కె.ఎస్ అనంతాచార్య, కవి
సభాధ్యక్షులు నెల్లుట్ల రమాదేవి
కవయిత్రి, రచయిత్రి, కార్టూనిస్ట్
ముఖ్య అతిథి, పుస్తకావిష్కర్త
డాక్టర్ నందిని సిధారెడ్డి
కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు
కృతి స్వీకర్త
శ్రీ ఒద్దిరాజు మురళీధరరావు రచయిత, అనువాదకులు, లెక్చరర్ (ర)
విశిష్ట అతిథి
విహారి, కవి, రచయిత, సాహిత్య విమర్శకులు
గౌరవ అతిథి
డాక్టర్ నాళేశ్వరం శంకరం
కవి, రచయిత, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు
ఆత్మీయ అతిథులు
కందుకూరి శ్రీరాములు
కవి, తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ అధ్యక్షులు
బెల్లం కొండ సంపత్
కవి, తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ కార్యదర్శి
డాక్టర్ కొండపల్లి నీహారిణి
కవయిత్రి, తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ ఉపాధ్యక్షురాలు
వందన సమర్పణ నక్క హరికృష్ణ, కవి

## షట్ పదులు

తలుపునైనా, కిటికీనైనా
అదుపులో వుంచేది గొళ్లెమే!
యథేచ్ఛగా పరుగెత్తేటి
అశ్వాన్ని పట్టి వుంచేది కళ్లెమే!
అన్నాదులారగించాలంటే
అనువుగా పనికొచ్చేది పళ్లెమే!

మనసుకు లౌక్య ఆనందాన్ని
కలిగించేది ధనసముపార్జనమే!
మనిషికి నిత్య ఆరోగ్యాన్ని
అందించేది మలమూత్ర విసర్జనమే
ఎంత కొలిచినా మట్టి విగ్రహాన్ని
ఎట్టకేలకు చేసేది నిమజ్జనమే!

- డా॥వడ్డేపల్లి కృష్ణ
సెల్: 9246541699

డా॥ మద్దాళి ఉషాగాయత్రిని సన్మానిస్తున్న అతిథులు.

ఈనెల 20న మధుర వీణ మ్యూజికల్స్ సంస్థ, ప్రముఖ గాయని వీణ ప్రముఖ గాయకుడు శ్రీ వై. ఎస్. రామకృష్ణ గార్ల నిర్వహణలో ప్రముఖ కూచిపూడి నాట్యగురువు డా॥మద్దాళి ఉషా గాయత్రి గారికి కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం వచ్చిన సందర్భంగా "ఆత్మీయ సత్కారం elivate elite studio అందజేస్తున్న వంశీ రామరాజు, రాజగోపాలరావు, చెన్నయ్య,ఒలేటి, సురేఖమూర్తి.

**నేటినిజం** సభ్యత రుసుము

ప్రతి వారం ప్రచురిస్తున్న 'సాహితీ కెరటాలు' గల 'నేటినిజం' 260 సంచికలు + పోస్టల్ ఛార్జీలు కలుపుకుని
**5** సం॥రాలకు రూ.**700/-**లు. **10** సం॥రాలకు రూ**1200/-**లు.
పత్రిక కావాలనుకున్నవారు సభ్యత రుసుమును
సెల్: **9705011453** కి గూగుల్‌పే మరియు ఫోన్‌పే ద్వారా పంపవచ్చు.
'నేటినిజం' దినపత్రిక,
ఎస్ఆర్‌టి-169, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020.

# ప్రపంచ మలేరియా కేసుల్లో 3 శాతం భారత్‌లోనే ఉన్నాయా...!

ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 2007 నుంచి 25 ఏప్రిల్ రోజున 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్యరంగాల్లో ప్రపంచ దేశాలు గుణాత్మక ఫలితాలను సాధించి పిల్లలతో పాటు పెద్దలను మలేరియా నుంచి కాపాడటం జరుగుతోంది. ప్రతి ఏట ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో 3.3 బిలియన్ల మలేరియా అంచున ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2021లో విశ్వవ్యాప్తంగా 6.27 లక్షల మలేరియా కారణ మరణాలు జరుగుతుండడం విచారకరం. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల ప్రజలను మలేరియా నుంచి కాపాడటం, ఒక బిలియన్ జనులకు మలేరియా సోకకుండా జాగ్రత్తలు చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రపంచ మలేరియా దినం -2024 నినాదంగా 'మలేరియా నిర్మూలనలో ప్రపంచ వ్యాప్తంగా సమానంగా మార్పు దిశగా వేగవంతమైన అడుగులు' అనే అంశాన్ని తీసుకొని సామాన్యులకు అవగాహన కల్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో దాదాపు అన్ని ప్రపంచ దేశాలు 'జీరో మలేరియా' దేశాలుగా రూపాంతరం చెందే దిశలో అడుగులు వేయడం సంతోషదాయకం.

### దక్షిణ ఆఫ్రికా దేశాల్లో మలేరియా ముప్పు:

ప్లాస్మోడియం పరాన్నజీవి వల్ల సంక్రమించే మలేరియా ప్రాణాంతకమైన వ్యాధిగా గుర్తించబడింది. ఆడ అనాఫిలిన్ దోమ కాటు వల్ల మానవులకు సోకే మలేరియా వల్ల అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో ప్రమాదకరంగా మారడం విచారకరం. విశ్వవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా 229 మిలియన్ల ప్రజలు కొత్తగా మలేరియా బారిన పడుతున్నారని 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' తేల్చింది. 2019లో 4.09 లక్షల మలేరియా మరణాలను ప్రపంచవ్యాప్తంగా గమనించారు. ప్రపంచ మలేరియా నివేదిక ప్రకారం 2021 ప్రకారం ప్రపంచ మలేరియా కేసుల్లో 95 శాతం ఆఫ్రికా దేశాల్లోనే బయట పడటమా కాకుండా 96 శాతం మరణాలు రికార్డు కావడం జరిగింది.

### మలేరియా రహిత దేశాలు:

ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. పరుసగా 3 ఏండ్ల పాటు మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలు, నేడు 43 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. 2025 నాటికి మరి కొన్ని దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. 2019లో మలేరియా కేసులు బయట పడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 10 వేల కన్న తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తు చేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత 3 ఏండ్లుగా మలేరియా కేసులు నమోదు కాలేదని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తించబడినవి. భూటాన్, కోస్టారికా, నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి.

### భారత్‌లో మలేరియా కేసులు:

1947లో భారత్ జనాభా 330 మిలియన్లు ఉండగా, అందులో ప్రతి ఏటా 75 మిలియన్ల ప్రజలకు మలేరియా సోకడం జరిగింది. ప్రపంచ మలేరియా కేసుల్లో 3 శాతం వరకు భారత్‌లో నమోదు అవుతున్నాయి. 1994లో కేసుల సంఖ్య 2.51 మిలియన్, మరణాలు 0.99 మిలియన్ గుర్తించారు. 2019లో 2.86 లక్షల కేసులు నమోదు కాగా, అక్టోబర్-2020 వరకు 1.57 లక్షల మలేరియా కేసులు నమోదైనాయి. 2000లో 29,500 మరణాలు నమోదు కాగా 2019లో మలేరియా మరణాల సంఖ్య గణనీయంగా పడిపోయి 7,700 లకు చేరడం శుభ పరిణామంగా గుర్తించారు. ఇండియాలో మలేరియా లాంటి 'వాహక జీవి ద్వారా కలిగే వ్యాధి (వెక్టర్ బార్న్ డిసీజెస్)' జాబితాలో డెంగ్యూ, ఫైలేరియాసిస్, కాలా-ఆజర్, జపనీస్ ఎన్సిఫలైటిస్, చికెన్ గున్యా లాంటి ప్రమాదకర రోగాలు దేశ వైద్యరంగానికి సవాళుగా నిలిచాయి. ఐరాస రూపొందించిన 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' గణాంకాల ప్రకారం ఇండియాలో మలేరియా నివారణ చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తేల్చింది. 2018 గణాంకాలతో పోల్చితే 2019లో మలేరియా కేసులు 21.3 శాతం, మరణాలు 20 శాతం తగ్గాయని తెలుస్తున్నది. ఇండియాలో 2000-19 మధ్య రెండు దశాబ్దాల కాలంలో మలేరియా కేసులు 83.34 శాతం, మరణాలు 92 శాతం తగ్గడంతో 'మిలినియమ్ డెవలప్‌మెంట్ గోల్స్ - 6' సాధించటంలో సఫలమైనట్లు గమనించారు. మన దేశంలో పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, యం పీల్లో అధిక మలేరియా కేసులను గమనించి, 'హై బర్డన్ టు హై ఇంపాక్ట్' ప్రణాళికలను అమలు పరిచారు.

### మలేరియా రహిత భారతం సాధ్యమా ?

2027 నాటికి ఇండియాను 'మలేరియా రహిత దేశం'గా ప్రకటించడానికి అనేక పటిష్ట కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టడం జరుగుతోంది. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా భావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీర అవయవాలు కప్పుకునేలా దుస్తువులు ధరించడం, డోర్‌లకు నెట్స్ అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విపత్తు విజృంభనతో మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు.

### మలేరియా కట్టడి మార్గాలు:

దశాబ్దాలుగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకర మలేరియా వ్యాధిని కట్టడి చేయడానికి అంతర్జాతీయ సమాజం నడుం బిగించడం సంతోషదాయకం. మలేరియా నివారణకు వివిధ దేశాలు వివిధ రకాలైన కార్యాచరణలను అమలు పరచడంలో సఫలీకృతం కావడం గమనిస్తున్నాం. మలేరియా కట్టడికి ప్రభుత్వాల రాజకీయ నిర్ణయాలు ప్రధానమైనవిగా గుర్తించారు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ మరియు సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సకారాత్మక చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి.

మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

(25 ఏప్రిల్ 'ప్రపంచ మలేరియా దినం' సందర్భంగా)

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## వర్ధమాన గాయనీమణులకు విజయలక్ష్మి స్ఫూర్తి

వరలక్ష్మికి పురస్కారం అందిస్తోన్న దైవజ్ఞశర్మ తదితరులు.

వర్ధమాన గాయనీమణులకు సింగింగ్‌స్టార్ విజయలక్ష్మి స్ఫూర్తిగా నిలుస్తారని సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ అన్నారు.శ్రీ మహాలక్ష్మి మెలోడీస్ ఆధ్వర్యంలో గాయని మహాలక్ష్మి సమర్పణలో సోమవారం రాత్రి త్యాగరాయ గానసభలో మధుర గాయని, కలైమామణి,ఎస్. జానకి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ప్రముఖగాయని విజయలక్ష్మికి ఎస్. జానకి పురస్కారం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ఎక్సలెన్సీ అవార్డు ప్రదాన సభ ఈ సందర్భంగా జరిగింది. పురస్కారం, అవార్డును బహూకరించిన దైవజ్ఞశర్మ మాట్లాడుతూ, విజయలక్ష్మి గానం ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. కార్యక్రమంలో ఓంకార్‌రాజు, లంక లక్ష్మీనారాయణ, గుదిబండి వెంకటరెడ్డి, వెంకట్‌రావు, మురళీధర్, వినోద్‌గౌడ్, నిర్వాహకుడు సత్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గాయనీగాయకులు ఆలపించిన గీతాలు శ్రోతలను ఆకట్టుకున్నాయి.

## మాడభూషి శ్రీధర్ దంపతులకు పురస్కారం

మాడభూషి శ్రీధర్ దంపతులను సత్కరిస్తున్న సత్యవాణి తదితులు.

సంఘసేవకురాలు నడింపల్లి యమునా పాఠక్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో ఉగాది పురస్కారాలు-2024 ప్రదానం సభ సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ మాడభూషి శ్రీధర్ వేదకళ్యాణి తదితరులకు అర్ధనారీశ్వరం, సేవా శ్రేష్ఠ అవార్డులు బహూకరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జి. సత్యవాణి మాట్లాడుతూ వివిధ రంగాల వారిని ఎంపిక చేసి అవార్డులు ఇచ్చి వారిని సత్కరించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐ. ఫోకస్ మిషన్ చీఫ్ కో-ఆర్డినేటర్ కె. వాసుదేవశర్మ, కె. హనుమంతరావు, జీఎస్. కుమారస్వామి, కె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 21న శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారి యాది కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కోలేటి దామోదర్ గుప్త, వేదికపై పొత్తూరి సుబ్బారావు, కళా వి.యస్. జనార్ధనమూర్తి.

## సునందామృతం

### జాల మత్స్య న్యాయము

జాలము అంటే వల. మత్స్యము అంటే చేప.

వలలో చిక్కుకున్న చేప వలలో నుండి బయట ప్రపంచాన్ని మొత్తం చూడగలదు.కానీ బయటకు రాలేదు.

దీనినే జాల మత్స్య న్యాయము అంటారు.

ఈ న్యాయము నేటి యువతకు సరిగ్గా సరిపోతుంది.

భక్త రామదాసుగా పిలువబడిన కంచెర్ల గోపన్న రాసిన దాశరథి శతకంలోని ఈ పద్యాన్ని చూద్దాం.

వనకరి చిక్కె మైననకు వాచవికిం జెడిపోయె మీను తా/ వినికిని జిక్కె జిల్వ కనువేదురు జెందెను లేళ్ళు తావిలో/ మనికి నశించె దేటి తరమా యిరుమూటిని గెల్వ నైదు సా/ ధనముల నీవె కావదగు దాశరథీ కరుణా పయోనిధీ!

ఏనుగు శరీర దురదతోనూ ,చేప జిహ్వ చాపల్యంతోనూ,పాము నాగస్వరం వినడంతోనూ, జింక తనకు కనిపించిన దానిని అనుసరిస్తూ,తుమ్మెద తామర పువ్వు లోని వాసనకు ఆకర్షితమై ప్రమాదంలో చిక్కుకుంటాయి. స్పర్శ, రుచి, వినికిడి, వాసన,చూపు... ఈ ఐదు పంచేంద్రియాలను నిగ్రహించుకోకపోతే పై వాటిలా ప్రమాదంలో చిక్కుకోక తప్పదు.వీటిని గెలవడం అంత సాధ్యమైన పని కాదని తన ఇష్ట దైవం అయిన శ్రీరాముడే వాటి నుంచి రక్షించగలడని నమ్మకంతో ప్రార్థిస్తూ రాసిన పద్యం ఇది.

జాలరి వలకు చిక్కుకున్న చేపలా, పంచేంద్రియాల వలలో చిక్కుకుని బయటికి రాలేక పోతున్న వివిధ జంతువుల్లా, అంతర్జాల మాయాజాలంలో చిక్కుకున్న యువత కూడా బయటికి రాలేక ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది.

ఇవి ముఖ్యంగా శారీరక, మానసిక,సామాజిక, నైతిక పరమైన సమస్యలు.ఇవి కేవలం సమస్యలు అయితే వాటికి సమాధానాలు ఉంటాయి. ఎలాగోలా పరిష్కరించుకోగలం. కానీ నేడవి సవాళ్ళుగా మారాయి.

యువత ఒక్క సారి ఆ మాయా జాలంలో చిక్కుకున్న తర్వాత తమ తప్పు తాము తెలుసుకున్నా బయటికి రాలేని స్థితి ఉంది.

పరిస్థితులు చేయి దాటక ముందే జాగ్రత్త పడాలి. ఇంద్రియాలను నిగ్రహించుకోవాలి.అప్పుడే జాల మత్స్య న్యాయం నుండి బయట పడవచ్చు.

-పురిమళ్ల సునంద
9441815722

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న

## 'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ

### నీలోమేఘశ్యామా

నీలిమేఘశ్యామా
పరంధామా
సకల గుణాభిరామా.
శివధనుర్భంగం కావించిన రామా
సీతను పెళ్ళాడిన రామా
తండ్రి మాటకోసం
రాజ్యం త్యజించిన రామా.
వనంలోన ఋషులను
భక్తితో సేవించిన రామా
అహల్యకు
శాపవిమోచనం చేసిన రామా
శబరి ఇచ్చిన ఎంగిలి పళ్లను
మహాప్రసాదంగా స్వీకరించిన రామా.
సుగ్రీవునితో స్నేహం చేసిన రామా
సీత జాడ కనిపెట్టిన హనుమను
అక్కున చేర్చుకున్న రామా
దశకంఠున్ని
సంహరించిన రామా.
అయోధ్యలో
పట్టాభిషిక్తుడైన సీతారామా
మర్యాద పురుషోత్తమ రామా
ధర్మస్వరూప రామా
రామరాజ్యం పాలించిన రామా.
-గజవెళ్ళి శ్రీనివాసాచారి

### నీలోమేఘశ్యామా

పాపము పండిన వేళ
భయము పహరాకాస్తుంటే
వణుకు వరదై ఇళ్ళని చుట్టేసి
రాక్షస పాలనకు రహదారి
చూపుతుంది.
మితిమీరిన అహంకారము
హద్దులుదాటి పద్దతి మరచి
బుద్ధిని బందిచేసి
విశ్వవిజేతననుకొంటు
విర్రవీగినప్పుడు అడ్డుకొనే
శక్తి ముందుకు వస్తుంది.
జనం గోస తీర్చి
గుండెల్లో దేవుడై నిలిచి
బాధలను తరిమేసేందుకు
పరసేవే పరమార్థమనుకొనే
యుగపురుషులోస్తారు.
బలమే కవచంగా మలచుకొని
జనం దుఖానికి కారకుడైతే
కారణజన్ముడు కాలాన్ని
జయించ వస్తాడు
కన్నీటి వరదను కట్టివేస్తారు.
పెద్దల మాటలకు
పద్దతి మార్చుకొని
యుద్ధమైనా వెనకాడని
వీరుడు , నీలమేఘశ్యాముడు
పాప సంహారంతో ప్రజల
మనసున దైవమై పూజలందు
కుంటున్నాడు
-డా.బి.సుధాకర్, సిద్దిపేట

### సీతా మనోహరుడు

నారాయణుడే నరునిగా
అవతరించిన శ్రీహరికి
వనవాసమైనా వైకుంఠమే మరి
సీతాదేవి తోడు నీడ
ధర్మమార్గము తెలిపిన
ఆదర్శపురుషుడు!!.
కౌమార వయసు లోనే
విశ్వామిత్రుని వెంట
యాగరక్షణకు వెళ్లి
తాటకాది రాక్షసులను సంహరించి
లోక శ్రేయస్సు కోరిన
కోదండరాముడు!!.
శివుని విల్లు విరిచి
సీతమనసు దోచి
పెళ్ళికుమారుడు అయిన
శ్రీరాముడు
సీతను చేపట్టి
అయోధ్యలో అడుగుపెట్టి
అందరిమదిలో కొలువై
తండ్రి ఆజ్ఞ శిరసావహించి
అడవిబాట పట్టెను
సత్యపథము చూపెను!!.
రక్కసుల దునుమాడి వచ్చి
సేదతీరుతున్న పతిత పావనడు
శ్రీరామునికి పాదసేవ చేస్తున్న
సతి సీతమ్మ!!.
ఆయోధ్యలో వున్నా
అడవిలో వున్నా
ఆదర్శం ఆ జంట
సీతారాముల జంట చూడ
కన్నులపంట
వీడని అనురాగం
వాడని ప్రేమబంధం
విశ్వమంత వెలుగు మురిపాల జంట!!
లక్ష్మణుడే లక్షణంగ
వెంటవచ్చె రక్షణగా
సీతారాములు ఎక్కడుంటే
అదియే
అతనికి వైకుంఠం
ధర్మమూర్తి రామయ్య
పతి బాటను అనుసరించిన సతి
ఏకమైన వారి మనసులకు సాటేది!!.
మాట బాణం సతి ఒకటే రామయ్యకు
రామ నామ జపము ఒకటే సీతమ్మకు
అశోకవనము
ఆనందవనము
రావణ సంహారం ఘనము
అందరిమది నందనవనము!!.
మానవుడిలను వెలసి
ధర్మమార్గమిలను చూపి
మానవుడే దేవుడై నిలిచి
హనుమ గుండెలో
గుడికట్ట కొలువుదీరిన
సుగుణాభిరాముడు
లక్ష్మణ సమేత సీతారాముడు!!
నీలమేఘశ్యాముడు
సీతా మనోహరుడు
జగదభిరాముడు
అందుకోవయ్యా మా
వందనాలు వేవేలు!!.
-డా.చీదెళ్ళ సీతాలక్ష్మి

### యుగపురుషుడు -శ్రీ రాముడు

అయోధ్యా పురవాసుడు
కౌసల్యా దశరథ తనయుడు
లోకోద్ధారణకై
ఇలలో జన్మించిన వాడు
త్రేతా యుగపురుషుడీ
శ్రీ రామ చంద్రుడు.
సర్వాంగ సుందర మూర్తి శ్రీ రాముడు
ధర్మం పోతపోస్తే కలిగే
రూప మతడు
ఆదర్శాలకు ప్రతి రూపమతడు
కష్టాల కడలిని ఈదిన వాడు
ఆనందాలకు నిలయమైన
అనంత రాముడు.
మంత్రముగ్ధ మనోహరుడు
సకల గుణ ధాముడు
శిధనస్సును విరిచినవాడు
జానకిని పరిణయమాడిన వాడు
సీతాసమేతుడై నిలిచిన
కళ్యాణ రాముడు.
తండ్రిమాట జవదాటని ఉత్తముడు
జనకుని మాటకై రాజ్యమొదులుకున్నోడు
హనుమకు అత్యంత ప్రీతిపాత్రు డైనాడు
సుగ్రీవుడునకు ప్రియ మిత్రుడైనాడు
రాతిని నాతిగచేసి
శబరికి మోక్షమునిచ్చాడు.
వానరులతో వారధి నిర్మించినవాడు
లంకాసురుడిని హతమార్చిన వాడు
సీతా సమేతుడై
పట్టాభిషేకం పొందినవాడు
రామ రాజ్యంతో వినతికెక్కినవాడు
ఒకే బాణ మొకే మాట
ఒకరే సతియన్నవాడు.
నీలిమేఘ శ్యాముడైన
కోదండ రాముడు
ధర్మానికి
నిలువెత్తు రూపమై నిలిచాడు
నరుడే నారాయణుడైన
తారక రాముడు
జానకి రాముడై జగతిని ఏలాడు
జగదభి రాముడైన రఘుకుల తిలకుడు
జన్మభూమి స్వర్గంకన్నా
మిన్నయని చాటాడు.
-మండికారి బాలాజీ ంటల

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.